



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 05-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 178 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### మీ బిడ్డగా

## ఒక్క అవకాశమివ్వండి

- రాష్ట్రాన్ని మార్చి చూపిస్తా
- రాజన్న రాజ్యం తీసుకొస్తా
- చంద్రబాబుది మనసులేని పాలన
- నెల్లూరు బహిరంగ సభలో వైఎస్ జగన్



నెల్లూరు : '2004లో నాన్నగారికి ఒక్క అవకాశం ఇచ్చారు. ఆ తరువాత ఆ మహానేత చెరగని ముద్ర ప్రతి గుండెలో వేసుకొని చనిపోయిన తరువాత కూడా ఇంకా బతికే ఉన్నారు. ఒక్కసారి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి, మీ బిడ్డగా జగన్‌కు అవకాశం ఇవ్వండి.. ఆ తరువాత రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యమనే విధంగా మంచి పరిపాలనను అందిస్తాను. నేను చనిపోయిన తరువాత నాన్న ఫొటో పక్కనే నా ఫొటో ఉండేలా గొప్ప పరిపాలనను ఇస్తాను. 3648 కిలోమీటర్లు నా పాదయాత్ర చూశారు. ఈ పదేళ్లలో నేను చేసిన వందలకొద్ది ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు చూశారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి. ఈ రాష్ట్రాన్ని ఎలా మారుస్తానో చేసి చూపిస్తాను.' అని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నెల్లూరు పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. అధికారంలోకి రాగానే నవరత్నాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డిలను ఆదరించి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సభలో ఆయన ఏమన్నారంటే..

జగన్ అనే నేను...

'నెల్లూరు బ్యారెజ్ పనులు.. దివంగత మహానేత వైఎస్సార్ హయాంలోనే సగం తరువాయి 2లో..

### మోదీకి యూఏఈ అత్యున్నత పురస్కారం



అబుదాబి: భారత ప్రధాని నరేంద్ర మోదీకి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. మోదీ హయాంలో భారత్‌తో యూఏఈకి బంధాలు ఎంతో బలపడ్డాయని అందుకే ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటిస్తున్నట్లు అబుదాబి యువరాజు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నాహ్యాన్ తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో ట్వీట్ చేశారు. ఎన్నడూ లేనంతగా భారత్‌తో మా బంధాలు బలపడ్డాయి. అందుకోసం నా మిత్రుడు, ప్రధాని మోదీ ఎంతగానో కృషిచేశారు.

ఆయన చేసిన ఈ కృషికి గాను ఆయనకు జాయెద్ పురస్కారాన్ని (దేశంలో అత్యున్నతమైనది) ప్రకటిస్తున్నాను. ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశానిర్దేశం చేశారని అన్నారు. ఇప్పటి వరకూ ఈ పురస్కారం అందుకున్న వారిలో రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి బుష్, ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీ , జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ ఉన్నారు. ఇప్పుడు ఈ జాబితాలో మోదీ కూడా చోటు దక్కించుకున్నారు.

### టీడీపీ చేస్తున్న

## దుష్ప్రచారాలు నమ్మొద్దు

- అనేక కులమతాల 'మినీ ఇండియా' గాజువాక
- పరిశ్రమలు ఉన్నా ఉపాధి లేకపోవటం దౌర్భాగ్యం
- డెయిరీ కాలుష్యాన్ని నివారిస్తాం
- భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం
- **అక్కిరెడ్డిపాలెం సభలో పవన్ కళ్యాణ్**
- ఉత్తరంలో గంటా మోగనివ్వను




గాజువాక: జనసేన పార్టీ అధికారంలోకి వస్తే డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం అవుతాయని తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని తమకు అండగా ఉన్న ఆడపడుచులకు ఇప్పటిసర్కారు కంటే ఎక్కువ మేలు చేస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల. పవన్ కళ్యాణ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గాజువాక అక్కిరెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ సగటు మనిషి సంక్షేమమే జనసేన పార్టీ ఆలోచనా విధానమని, రహదారుల వెంబడి చిరువ్యాపారాలు చేసుకొనేవారిని రోడ్డువిస్తరణ పేరుతో వెళ్లిపోమనే చర్యలకు జనసేన పార్టీ వ్యతిరేకమన్నారు.ఏసీ రూముల్లో కాకుండా గాజువాకలో కూర్చొని తరువాయి 2లో..




## మురళీమోహన్‌పై కేసు



హైదరాబాద్: రాజమండ్రి ఎంపీ, టీడీపీ నాయకుడు మురళీమోహన్‌పై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం సాయంత్రం హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డ 2 కోట్ల రూపాయలకు సంబంధించి మురళీమోహన్‌తో పాటు మరో ఐదుగురిపై కూడా కేసు నమోదు చేసినట్లు సైబరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. వీరిలో ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో ఉండగా, మురళీమోహన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

ఈ ఘటనపై గురువారం సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాలకు నిమ్మలూరి శ్రీహరి, పండరి అనే ఇద్దరు వ్యక్తులు హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా కనిపించారు. దీంతో వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 2 కోట్ల రూపాయలు లభ్యమయ్యాయి. దీనిపై విచారణ చేపట్టగా జయభేరి ఉద్యోగులు జగన్మోహన్, ధర్మరాజులు వారికి డబ్బు ఇచ్చినట్టు నిందితులు తెలిపారు. ఈ డబ్బు కోసం యలమంచిలి మురళీకృష్ణ, మురళీమోహన్ రాజమండ్రిలో ఎదురుచూస్తుంటారని కూడా పేర్కొన్నారు. హైటెక్ సిటీ నుంచి సికింద్రాబాద్, అక్కడి నుంచి గరీబ్‌రథ్ ట్రైన్‌లో రాజమండ్రికి తరలించేందుకు నిందితులు యత్నించారు. దీంతో ఈ కేసుతో సంబంధం ఉన్న ఆరుగురిపై ఐపీసీ సెక్షన్ 171(బీ), (సీ), (ఈ), (ఎఫ్) లకింద కేసు నమోదు చేశామ'ని తరువాయి 2లో..

### కేసీఆర్, మోదీ, జగన్‌లను

## చిత్తుగా ఓడించండి

- వీరిని నమ్ముకుంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే
- కోటి మందికి ఉచితంగా స్మార్ట్‌ఫోన్లు అందజేస్తా
- నీటి సమస్యలు తీరాలంటే మన ప్రభుత్వమే రావాలి
- ప్రకాశం ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి



గిద్దలూరు: మోదీ, కేసీఆర్, జగన్‌ను ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రంలో రాహుల్ ఓడిపోతారని, మోదీ గెలుస్తారని అన్న జగన్‌పై చంద్రబాబు మండిపడ్డారు. వెంకటేశ్వరస్వామి సాక్షిగా హామీలిచ్చి మోదీ మనకు అన్యాయం చేశారని గుర్తుచేశారు. ఇక కేసీఆర్ ఏపీకి ఏనాడైనా అనుకూలంగా మాట్లాడారా? అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నామని బుధవారం తరువాయి 2లో..







# క్రిటికల్ పోలింగు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి: డిఐజి పాలరాజ్ ఆదేశం




విజయనగరం: సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిం చేందుకుగాను క్రిటికల్ పోలింగు కేంద్రాలపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి జి. పాలరాజు ఆదేశించారు. మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని గురువారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ నిర్వహించారు. ప్రజా స్వామ్యయుతంగా, ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా ఎన్నికల నిర్వ హణకు సన్నాహకాలు, రెవెన్యూ, పోలీసు అధికారుల సమన్వయం గురించి చేపట్టాల్సిన అంశాలపైనే ప్రధానంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి జి. పాలరాజు సంబంధిత పోలీసు అధికారులకు రూట్ మొబైల్స్, స్ట్రైకింగు ఫోర్సు మరియు స్పెషల్ స్ట్రైకింగు ఫోర్సుల మధ్య సమన్వయం సాధించాలన్నారు. మొబైల్ ఫోర్సుగా నియమించే పోలీసు అధికారులను,సిబ్బంది స్మార్ట్ ఫోనుల్లో ఎన్నికల కమిషను ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాపును నిక్షిప్తం చేయా లన్నారు.పోలింగు రోజున ఏదైనా సమస్య తలెత్తినపుడు సంఘటనా స్థలానికి సదరు మొబైలు పార్టీ ఎంత దూరంలో ఉన్నది, ఎంత సమయంకు సంఘటనా స్థలంకు చేరుకోగలరు అన్న విషయాన్ని ఈ మొబైలు యాప్‌తో ముందుగానే గుర్తించవచ్చు నన్నారు. జిల్లా పోలీసుశాఖ తొమ్మిది అసెంబ్లీ సెగ్మెంట్లులో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును విశాఖ డిఐజి సమీక్షించి, తన సంతృప్తిని వ్యక్తపర్చారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంటుకు ఒక ఉన్నత స్థాయి పోలీసు అధికారిని పర్యవేక్షణాధికారిగా నియమిస్తామని, సి-విజిల్‌కు వచ్చే ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలు, కృషి వలన రాష్ట్ర వ్యాప్తంగా విజయనగరం జిల్లా అన్ని విభాగాల్లోను ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మరియు జిల్లా పోలీసు యంత్రాంగ కృషిని డిఐజి అభినందించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ - ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతి యుతంగా, స్వేచ్ఛగా జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పోలీసు అధికారులందరూ మరింత చురుకుగా, పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనలను అమలు చేయుటలో ఎటువంటి అలసత్వం వద్దని పోలీసు అధి కారులను ఆయన హెచ్చరించారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ చేపట్టినభద్రతా చర్యలను, క్రిటికల్, నార్మల్ పోలింగు కేంద్రాలు వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలను విశాఖ రేంజ్ డిఐజికు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ ఎన్నికలలో ఉద్యోగ విరమణ చేసిన పోలీసు, ఆర్మీ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, భారత స్కౌట్స్ మరియు గైడ్సుల సేవలను కూడా వినియోగిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహన రావు, 5వ బెటాలియన్ కమాండెంట్ కోటేశ్వర రావు, విజయనగరం డిఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్, బొబ్బిలి ఎఎస్పీ గౌతమి శాలి, పార్వతీపురం ఎఎస్పీ సుమిత్ గరుడ్, ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ జె. పాపారావు, ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీలు బి. మోహన రావు, సిహెచ్. పాపారావు, మహిళా పిఎస్‌డిఎస్పీ పెంటారావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సి.ఎం. నాయుడు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్ధి గణేష్‌ను గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న భేతిరెడ్డి విజయ్‌కుమార్

నర్సీపట్నం : నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పెట్ల ఉమాశంకరగణేష్ గెలిపించాలని నర్సీపట్నం మున్సిపాలిటీ పదో వార్డు కన్వీనర్ భేతిరెడ్డి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. రావాలి జగన్ కావాలి జగన్ కార్య క్రమంలో భాగంగా రామ్‌నగర్‌వీధిలో జగన్మో హనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్ధి గణేష్‌ను గెలిపించాలని కోరారు. నవరత్నాల పత్రాలను అందించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నర్సీపట్నం వైసిపి అభ్యర్ధి పోటీ చేస్తున్న గణేష్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. గణేష్ వంటి యువకులు ఎంతో అవసర మన్నారు. రాజన్న రాజ్యం జగన్మో హనరెడ్డితోనే సాధ్యమన్నారు. కావున ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివి.రమణ, చిటికెల ప్రసాద్, శ్రీను, సత్తిబాబు, లోవ, నర్సింగరావు, నాయుడు, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో పర్యటించిన అమర్



అనకాపల్లి : మండలంలో ఊడేరు, అల్లిఖానుడిపాలెం తదితర గ్రామాల్లో గురువారం వైసీపీ అసెంబ్లీ అభ్యర్ది గుడివాడ అమర్‌నాథ్ దాడి రత్నాకర్, దంతులూరి దిలీప్ కుమార్, తదితరులు పర్యటించి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే జరిగే అభివృద్దిని వివ రించారు. అలాగే తుమ్మపాలలో సుమారు 200 మంది వైసీపీలో చేరారు. వీరికి అమర్‌నాధ్ కండువాలు వేసి సాదారంగా ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాటి చినరాజారావు, గొర్లి సూరి బాబు, ఒమ్మి శ్రీను, పొలిమేర కోటీశ్వరరావు, వైసీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి... అండగా ఉంటాం

## అదితి విజయలక్ష్మి గజపతిరాజు



విజయనగరం : పేదల సంక్షేమమే తెదేపా ధ్యేయమని, మరోసారి తెదేపానే గెలిపిస్తే అండగా ఉంటామని విజయనగరం నియోజకవర్గ తెదేపా అభ్యర్ధి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. గురువారం 1వ వార్డు పరిధిలోని లంకాపట్నం, 16వ వార్డు పరిధిలో జమ్ము ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదితి గజపతిరాజు ప్రచారానికి విశేష స్పందన లభించింది. మహిళలందరూ హారతులతో స్వాగతం పలుకుతూ విజయతిలకం దిద్ది మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సుస్థిరపాలన సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగిస్తున్నా రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నది చంద్రబాబేనని, ఆయనను మళ్లీ సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గడచిన ఐదేళ్లలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఘననీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి పార్లమెంట్ సభ్యునిగా తన తండ్రి అశోక్ గజపతి రాజును, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సి పల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, ఎస్ఎన్ఎం రాజు, సోము స్రవంతి, రౌతు పద్మ, గంటా మోహన రావు, రౌతు నర్సింహమూర్తి, పాగిరి పైడిరాజు, బండి జనార్ధన్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఈవియంల కమిషనింగ్ కార్యక్రమం


పెద్దాపురం : ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ మహారాణి కళాశాలలో ఏర్పాటు చేయాలని 39-పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో, ఆర్డీవో ఎస్ఎస్‌విబి. వసంతరాయుడు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో ఆర్వో మాట్లాడుతూ ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభమ వుతుందని చెప్పారు. కమిషనింగ్ ప్రక్రియకు సూపర్‌వైజర్ అధికారులుగా సామర్లకోట, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్లు వ్యవహ రిస్తారని, అలాగే నియోజకవర్గానికి కేటాయించిన 14మంది సెక్టోరల్ అధికారులు, వారికి ప్రతి నిధులుగా రూట్ ఆఫీసర్లు, విఆర్ఏలు, మాక్‌పోల్ నిర్వహించడానికి కేటాయించిన అధికారులు, వారి సహాయ సిబ్బంది, ఈవీఎం ర్యాండమైజేషన్‌కు నియమించిన అధికారులు, సహాయకులు, చెకింగ్ ఆఫ్ కమిషనింగ్‌కు కేటా యించిన అధికారులు, స్ట్రాంగ్ రూవమ్ ఇన్ ఛార్జి, రిఫ్రెష్‌మెంట్‌కు కేటాయించిన సిబ్బంది, ఈ కమిషనింగ్ ప్రక్రియలో ఉంటారని తెలిపారు. కమిషనింగ్‌కు నియమించిన అధికారులు, సిబ్బందికి వారికి ఇచ్చిన ఐడెంటిటి కార్డు ద్వారా అనుమతి వుంటుందని, పోలీసు బందోబస్తు మధ్య ఈ కమినింగ్ నిర్వహిస్తు న్నామని చెప్పారు.

సెల్‌ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. మహారాణి కళాశాలలో బెల్ ఇంజనీర్లు ద్వారా వివిధ ప్యాట్‌లలో పోటీలో ఉన్న అభ్యర్ధుల పేర్లు, పార్టీ గుర్తులు లోడింగ్ ప్రక్రియ ప్రారం భించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో కె.గోపాలకృష్ణ, ఆర్ఐ రవితేజలు ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాటుపై పరిశీలకుల సంతృప్తి

విజయనగరం:ఎన్నికల ఏర్పాటు నిర్వహణలో విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అరవింద కుమార్ వర్మ సంతృప్తిని వ్యక్తం చేవారు. గురువారం కలక్టరేట్‌లో రెండో రేండమైజేషన్ కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అసంబ్లీ నియోజకవర్గా పరిధిలో పోలింగ్ కేంద్రాలకు ఇవిఎం, వివిప్యాట్లు చేరాయా లేదా వివరిం చారు. డేటాను గమనించి వివరాలను డిఆర్ఓ జె.వెంకటరావు ద్వారా తెలుసుకున్నారు.

# జగజ్జీవన్‌రామ్ 112వ జయంతి వేడుకలు



బాబు జగజ్జీవన్‌రామ్ వేడుకలు జరుగుతున్న దృశ్యం

నాతవరం : డాక్టర్.బాబూ జగజ్జీవన్‌రామ్ 112వ జయంతి వేడుకలను గురువారం మర్రిపాలెం మండల పరిషత్ ప్రాధమికొన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కాంతరాజు మాట్లా డుతూ స్వాతంత్ర సమరయోధులుగా, భారత ఉపప్రధానిగా అనేక సేవలు అందించారన్నారు. వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా భారత దేశానికి ఎనలేని సేవలు అందించిన నాయకుడు, అంటరానితనంపై రాజీనాలేని పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వాసురెడ్డి పైడియ్య, కమిలి ప్రభుదాస్, అరుణకుమారి, అనంతలక్ష్మి, కన్నూరు అర్జున్, సాంతారి కాంతరాజు, గంటేడ అప్పలరాజు, లాలా నూకయ్యనాయుడు, పాఠశాల విద్యార్ధులు పాల్గొన్నారు.

# 6న శ్రీక్షేత్రంలో ఉగాది వేడుకలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో ఈ నెల 6వ తేదీ శనివారం ఉగాది వేడుకలను నిర్వ హించనున్నామని దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు.సాయంత్రం 5 గంటల నుండి శాస్త్రీయ సంగీతం, కీర్తనలు, పాటలు, నృత్యప్రదర్శనలు ఉంటాయని, అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఉపద్రష్ట వర ప్రసాద్‌చే పంచాంగ శ్రవణం, భజనానంద హారతి, ఉగాది పుర స్కారాల ప్రదానోత్సవం జరుగుతుందని ప్రకటనలో పొందుపరచారు.

# నేడు మండలంలో అయ్యన్న ఎన్నికల ప్రచారం

నాతవరం : ఈ నెల 5న నాతవరం మండ లంలో టీడీపీ అభ్యర్ధి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్నికల ప్రచారం నిర్వ హిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షులు నందిపల్లి వెంకట రమణ తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సరుగుడు, 11 గంటలకు పెద గొలుగొండపేట, 12 గంటలకు చినగొలు గొండ పేట, 3 గంటలకు ఎస్.బి.పట్నం, 4 గంటలకు ఏపిపురం, 6 గంటలకు మన్యపురట్ల, 8 గంట లకు మర్రిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, కావున పార్టీ నాయకులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

# టీడీపీ చేస్తున్న దుష్టచారాలు నమ్మొద్దు

ఇక్కడి సమస్యలను తెలుసుకుంటామన్న ఆయన ఇక్కడి సమస్యలను చిన్నవిగా భావించబోమని ప్రతీ సమస్యకు పాలసీల రూపంలో పరిష్కారాన్ని తీసుకువస్తామన్నారు.విశాఖ నగరం తనకు తల్లిలాంటిదని పేర్కొన్న పవన్ గాజువాక పరిసర ప్రాంతాలలో పదులసంఖ్యలో పరిశ్రమలున్నా స్థానిక యువతకు ఉపాధి లేకపోవటం బాదిస్తోందన్నారు. పరిశ్రమల నిర్మాణంలో ముందుచూపు లేకపోవటంతో అనేకమంది జీవనోపాధి కోల్పోతున్నారని, ఇటువంటి పరిస్థితులు సామాజిక అసమానతలకు కారణం అవుతున్నాయని అన్నారు. తాను ఎన్నికలలో విజయం సాధించిన నాటి నుంచి గాజువాక ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పిన పవన్ ప్రజలపై వరాలజల్లులు కురిపించారు. డ్వాక్రాసంఘాల లీడర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి జూనియర్ క్లర్క్ స్థాయి జీతాలను ఇస్తామని అలాగే బ్యాంకర్ల నుంచి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత తమదని అన్నారు. అరవై ఏళ్లు నిండిన జర్నలిస్టులకు ప్రతీనెలా 8వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించారు. మహిళా కార్మికుల బిడ్డల సంరక్షణకోసం ప్రత్యేక శిశు కేంద్రాలతో పాటు నిరాదరణకు గురైన వ ృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వమే ఆదరణ నిలయాలు నడిపేలా చర్యలు చేపడతామన్నారు. బయటకు వెళ్లలేని వ ృద్ధుల సౌకర్యార్థం ఇంటివద్దకే మందులు వచ్చేలా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తామన్నారు.దేశంకోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల పేర్లతో పది ఎకరాల్లో దేశభక్తి ప్రాంగణాలు నిర్మించి వాటిలో వ ృత్తినైపుణ్య కోర్సులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన అధికారంలోకి వచ్చిన 45 రోజులలో గాజువాక అభివ ృద్ధికి సంబంధించి ఓ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తామని స్థలాల వినియోగం క్రీడాస్థలాల ఏర్పాటు వంటి అంశాలను ఆ మాస్టర్ ప్లాన్‌లో ఉంచుతామన్నారు. అనేక కులమతాల సమ్మేళనమైన గాజువాక నియోజకవర్గాన్ని మినీఇండియాగా అభివర్ణించిన పవన్ గాజువాక నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మార్చి ఆమోడల్ దేశమంతా వ్యాపించాలన్నది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.జనసేన పార్టీ హామీలను చూసి తనను అందరిలాంటి రాజకీయ నాయకుడిగా బావించవద్దని తనను ప్రజలంతా తమ ఇంటిలో మనిషిగా గుర్తించాలని కోరారు. ఈనెల 11వ తేదిన జరగనున్న ఎన్నికలలో గాజుగ్లాసు గుర్తుపై ఓటువేసి తనను అలాగే పార్లమెంటు అభ్యర్థి వివి లక్ష్మీనారాయణను అధికమెజారిటీతో గెలిపించాలని అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికసంఖ్యలో జనసేన కార్యకర్తలు,వీరమహిళలు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఒక్క అవకాశమివ్వండి

పూర్తయ్యాయి. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఆ పనులు ఇంకా పూర్తి కాలేదు. ఇంతటి దారుణమైన పాలన ఎక్కడైనా ఉందా? ఫ్లాట్ కట్టడానికి ఎంత ఖర్చు అవుతుందో అని అడిగితే ప్రతి బిల్డర్ చెప్తాడు. స్థలాలు ఉచితమే.. లిఫ్టులు ఉండవు.. అలాంటి ఫ్లాట్‌లను అడుగుకు రూ.2వేలకు అమ్ముతున్నారు. మూడు లక్షలతో అయ్యే ఫ్లాట్‌ను రూ.6 లక్షలకు అమ్ముతున్నారు. ఇందులో లక్షన్నర కేంద్ర ప్రభుత్వం ఇస్తుందంటా.. మరో లక్షన్నర రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందంటా. బాగానే ఉంది. మిగిలిన రూ. 3 లక్షలను ప్రజలు కడుతూనే ఉండాలంట. పేదవాడి పేరిట అప్పురాస్తే.. నెలనెల కడుతుపోవాలంట. రేపొద్దున దేవుడు ఆశీర్వదించి మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. ఆ అప్పు మొత్తాన్ని మాఫీ చేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ విషయాన్ని పాదయాత్ర జరుగుతున్నప్పుడు కూడా చెబుతూ భరోసా ఇచ్చాను. మళ్లీ ఈ మాటనే పునరుద్ఘటిస్తున్నాను. వాళ్లు ఇచ్చే ఫ్లాట్‌లు వద్దనకండి. ఏదైతే అప్పుగా రాసుకున్నారో.. 20 ఏళ్ల పాటు నెలనెల రూ.3వేల కడుతుపోవాలో దాన్ని పూర్తిగా మాఫీ చేస్తాను.

నారాయణ కోసం..

ప్రతి జిల్లాలో యూనివర్సిటీ ఉండాలని వైఎస్సార్ సింహపురి యూనివర్సిటీని తీసుకొచ్చారు. ఏ ముఖ్యమంత్రి అయినా చదవులు బాగా చెప్పించాలని ఆలోచన చేయాలి.. కానీ అక్షరాల 200 టీచర్ పోస్టులు ఖాళీగా పెట్టారు. అదే యూనివర్సిటీలో అవినీతి అక్రమాలకు అడ్డు అదుపులేకుండా పోయింది. ఒక్కసారి రాష్ట్రంలోని చదువులపై ఆలోచన చేయమని కోరుతున్నా. పిల్లలను చదివించే కార్యక్రమాన్ని ప్రభుత్వం నుంచి మళ్లించి ప్రయివేట్ పరం చేయాలని ఆరాట పడుతున్నారు. కారణం బినామీగా ఉన్న నారాయణ స్కూళ్ల కోసం. ఎల్‌కేజీ చదవాలంటే వేలల్లో ఫీజుల వసూలు చేసే పరిస్థితి తీసుకొచ్చారు. ఆస్థులు అమ్ముకోకుండా మీ పిల్లలను చదివించే పరిస్థితి ఉందా? ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నా.. దయలేని పరిపాలన..మనసులేని పరిపాలన.. మోసం చేసే పరిపాలన.. అబద్దాలు చెప్పే పరిపాలన.. అధర్మం చేసే పరిపాలన.. అవినీతి చేసే పరిపాలన.. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో? ఇదే కదా అని మీ అందరి సమక్షంలో అడుగుతున్నాను.

రాక్షసుడిలా చిత్రకరిస్తున్నాయి..

ఇక రాష్ట్రంలోని వ్యవస్థల పరిస్థితిని ఒక్కసారి చూడమని కోరుతున్నా. ఇక్కడే పక్కన మీ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ ఉన్నాడు. యువకుడు..సౌమ్యుడు. మంచి వాడు. పేదల కోసం సొంత డబ్బును ఖర్చుపెట్టేవాడు. కానీ ఇలాంటి వ్యక్తిని ఇదే ఈనాడు. ఆంధ్రోజ్యోతి, టీవీ9, టీవీ5 అమ్ముడుపోయిన మీడియా వ్యవస్థ ఏం చూపిస్తున్నాయి? అనిల్ ఏదో రాక్షసుడన్నట్టుగా పథకం, పద్దతి ప్రకారం చిత్రికరిస్తున్నాయి. కానీ ఇదే నారాయణ సంస్థలో పిల్లలు చనిపోతున్నారు.. ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. సాక్షాత్తు 10 వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు పూర్తిగా లీకవుతున్నాయి. ఆ నారాయణ కాలేజీలో చేయని అన్యాయం ఉండదు. అటువంటి కాలేజీలకు సబంధించిన నారాయణ మాత్రం అహా ఓహో.. అని ఎంతటి గొప్ప వాడో అని రాస్తున్నాయి. ఈ అమ్ముడుపోయిన మీడియా వ్యవస్థను ఒక్కసారి గమనించమని కోరుతున్నా. వచ్చే గురువారం నాడే.. 11వ తేదిన ఎన్నికలు జరగబోతున్నాయి. మార్పు కోసం ఓటేయమని మీ అందరిని కోరుతున్నా. ఎన్నికలు వచ్చే సరికి ఈ కుట్రలు మరింత పెరుగుతాయి. చంద్రబాబు చేయని మోసం ఉండదు. ప్రతిగ్రామానికి మూటలు మూటలు డబ్బులు పంపిస్తారు. ఓటు కొనేందుకు ప్రతి ఒక్కరి చేతిలో రూ.3వేలు పెడతారు. మీరందరూ గ్రామాలకు వెళ్లండి ప్రతి ఒక్కరిని కలిసి నవరత్నాల గురించి చెప్పండి. చంద్రబాబు ఇచ్చే రూ.3వేలకు మోసపోవద్దని చెప్పండి. 20 రోజులు ఓపిక పడితే జగనన్న ప్రభుత్వం వస్తుందని చెప్పండి. జగనన్న వచ్చిన తర్వాత జరిగే సంక్షేమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి.' అని వైఎస్ జగన్ కోరారు.

# మురళీమోహన్‌పై కేసు

వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో తనిఖీల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో ఇద్దరు వ్యక్తుల నుంచి 2 కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. రాజమండ్రి లోక్‌సభ స్థానంలో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తున్న మురళీమోహన్ కోడలు రూపకు అందజేయడానికే ఆ మొత్తం తీసుకెళ్తున్నామని నిందితులు అంగీకరించారు.

# కేసీఆర్, మోదీ, జగన్‌లను చిత్తుగా ఓడించండి

రాష్ట్ర పర్యటన సందర్భంగా మాయావతి చెప్పారన్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్, జగన్, మోదీలపై తీవ్ర విమర్శలు కురిపించారు. వారిని నమ్ముకుంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని, వారికి ఓట్లు వేయొద్దని పిలుపునిచ్చారు. పోలవరంతో కేసీఆర్‌కు ఏం సంబంధం? వాళ్ల రాష్ట్రంలోని భద్రాచలం మునిగిపోతుందని పోలవరం కట్టకూడదంటున్నారు. అవసరమైతే భద్రాచలాన్ని కూడా మేమే తీసుకుంటాం. ఏమవుతుందో చూస్తా. నాగార్జున సాగర్, శ్రీశైలం తెలంగాణ నియంత్రణలో పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి రెగ్యులేటర్లు మూసేయాలని పట్టుబడుతున్నారు. ఇలాంటి వాళ్లతో జగన్ చేతులు కలిపారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు బాగుపడాలంటే నీళ్లు కావాలి. అందుకే అన్ని ప్రాజెక్టులపైనా శ్రద్ధ పెట్టాను. నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా కలిపాం. జగన్ పార్టీ దీన్ని అడ్డుకోవాలని చూసింది. పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చాను. దీనివల్ల శ్రీశైలంలో నీళ్లు నిల్వఉంచి ఆ మొత్తాన్ని రాయలసీమకు అందించాను. కుప్పం కంటే ముందు పులివెందులకు నీళ్లిచ్చా. స్వయంగా జగన్ నియోజకవర్గానికి నేనే నీళ్లిచ్చా. కనీసం జగన్ తన సొంత నియోజకవర్గానికి కూడా నీళ్లు కావాలని నన్ను అడగలేదు. నీళ్లు కావాలంటే తెదేపా గెలిచి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు.

వలసలు నివారిస్తాం..

పేదలు ఎక్కువ ఉండే నియోజకవర్గం గిద్దలూరు. ఎక్కువ భూమి ఉంది కానీ నీటి సమస్య ఉంది. భవిష్యత్తులో ఇక్కడి వాళ్లు వలస పోకుండా చేస్తా. ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడేలా అభివృద్ధి చేస్తా. ఈ మధ్య ఓ వృద్ధ మహిళ రాజధాని నిర్మాణానికి తాను దాచుకున్న రూ.50 వేలు విరాళమివ్వడం నన్ను ఎంతగానో కదిలించింది.

కోటి మందికి స్మార్ట్‌ఫోన్లు..

కోటి మంది చెల్లెళ్లకు రాబోయే పండుగల సమయంలో రెండు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలందరికీ స్మార్ట్‌ఫోన్‌లు ఇస్తాం. దాదాపు కోటి మందికి అందిస్తాం. ఏదైనా సమస్య ఉందని ఒక బటన్ నొక్కితే చాలు నేరుగా మేం పరిశీలిస్తాం. రైతుకు పెద్దన్నగా ఉండాలనుకుంటున్నా. వారి కోసం రూ.24,500 కోట్లు రుణమాఫీ చేశాం. ఇంతమంది ప్రజాదరణ నాకు ఉండగా నేనెవరికి భయపడాలి? ఎన్నికల వేళ జగన్ ఎన్నికల ప్రచారానికి వస్తున్న యువతకు మందుపోస్తున్నారని తల్లులు ఆవేదన చెందుతున్నారు. నా దగ్గర సీబీఎన్ ఆర్మీ ఉంది. వాళ్లే ఉత్సాహంగా ముందుకొచ్చి సేవలందిస్తున్నారు. ఇక్కడి నేత మాగుంట శ్రీనివాసులు రెడ్డి భయపడి పారిపోయారు. తెదేపాలో ఉంటే సీబీఐ దాడులు చేస్తుందని, ఐటీ సోదాలు జరుగుతాయని జంకారు. భయపడే వారు నా దగ్గరకు ఎందుకు రావాలి. ఎమ్మెల్సీ తీసుకొని, ఎంపీగా పోటీ చేయమంటే పారిపోయారు.

ఇప్పుడు ఆ స్థానంలో శిద్దా రాఘవరావు పోటీ చేస్తున్నారు. ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



గాజువాకః వియోజక వర్గంలో గురువారం వై యస్ ర్ సి పి నాయకులు దొడ్డి రమణ ఆధ్వర్యంలో వై యస్ ర్ సి పి శాసన సభ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం భారి ఎత్తున అత్యదిక జనాలతో ర్యాలీ ప్రారంబిచారు యతపాలెం, దిబ్బలపాలెం, అశోక్ నగర్, ప్రియదర్శిని కొలని, వంబ్యే కొలనిలలో ఇంటి ఇంటికి తెరిగి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లతో ప్రచారం చేసారు మన శాసన సభ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డికి, లోకసభ అభ్యరి ఎంవీవీ సత్యనారాయణకి ఫ్యాన్ గుర్తికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించివలందిగా ఆయా వార్డు ఓటర్లకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రమణతో పాటు మంత్రి మంజుల, సంపంగి అప్పలనాయుడు, గంతిపిల్లి అమ్మోరు, రెడ్డి, పూడి శాంతి, గుజ్జు లక్ష్మి, పుష్ప, అజీర్, తెబోడి శంకర్, నోల్లి స్వామి, ధనరాజు, కంబాల బాపన్న్య, నోల్లి పోలరాజు, పాల అప్పలరెడ్డి మరియు పార్టీ అబిమానులు కార్యకర్తలు వేలాది మంది జనాలతో ర్యాలీలో పోలోగ్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించివలిందిగా ప్రచారం నిర్వహించారు.

# బాదంగీర్ సాయికి ఉగాది పురస్కారం



డాబాగార్డెన్స్: విశాఖ నగరానికి చెందిన రంగసాయి నాటక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ వి వి ఎస్ మూర్తి ( బాదంగీర్ సాయి) కళారంగానికి చేస్తున్న సేవలు గుర్తించి సద్గీత్ క్రియేషన్స్ ఉగాది పురస్కారాన్ని ప్రకటించింది.

ఈనెల 5న వికారి నామ సంవత్సర నూతన తెలుగు సంవత్సరాది వేడుకలు పురస్కరించుకుని సుజాత నగర్ లోని కమ్యూనిటీ భవనంలో శు క్రవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించే అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయనకు పురస్కారాన్ని అందజేసి సత్కరించనున్నారు. గడిచిన 30 ఏళ్లుగా బాదంగీర్ సాయి నగరంలో కళా ప్రోత్సాహకుడు గా, పత్రికా సంపాదకునిగా, రంగస్థల, మిమిక్రీ కళాకారుడుగా, రచయితగా ఉంటూ లలిత కళా రంగానికి, విశిష్ట సేవలు అందిస్తున్నారు.

దేశంలో మొదటిసారిగా విశాఖలో ఆయన నాటక గ్రంథాలయాన్ని స్థాపించారు. రంగసాయి నాటక సంఘం ద్వారా ప్రముఖ సురభి నాటక సంస్థ సహకారంతో సాంఘిక, పౌరాణిక, జానపద, చారిత్రాత్మక ప్రదర్శనలు ఏర్పాటు చేసి నాటక కళా అభిమానులకు కనువిందు చేశారు. ఇంతే కాకుండా తెలుగు రాష్ట్రాలలో ఉన్న నాటక సంస్థలను, కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు.

# విశాఖ 'ఉత్తర' అభివృద్ధి గంటాతోనే సాధ్యం

## టీడీపీ నాయకురాలు పి. మాధవిలత



విశాఖ సిటీః విశాఖ ఉత్తర నియోజకవర్గ అభివ ృద్ధి కేవలం గంటా శ్రీనివాసరావు వల్లే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాధవీలత పేర్కొన్నారు.

గురువారం ఎమ్మెల్యేగా గంటా మరలా గెలవాలంటూ ఉత్తర నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవిలత, టీడీపీ 11వ వార్డు యూత్ అధ్యక్షుడు కే .బంగారి బాబు మాట్లాడుతూ తమ నాయకుడు గంటా శ్రీనివాసరావు ఉత్తరంలో మహిళలందరికీ పెద్దన్నగా అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు, అన్ని వర్గాలను కలుపుకుని వెళ్ళటంలో గంటా ప్రధముడని వారు కొనియాడారు. ఎమ్మెల్యేగా గంటా అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం అని వారు జోస్యం పలికారు.

ఈ కార్యక్రమంలో తమ్మినేని మాధవ్, వంశీక ృష్ణ, శశికుమార్, రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నృత్య స్వరార్చన 6న

## పోస్టర్ ఆవిష్కరించిన ఎయు వి.సి.



ఆంధ్రా యూనివర్సిటీః ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నాట్య పరిమళ మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 6న సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో "అష్టోత్తర శత నృత్య సంగీతార్చన" పేరిట నృత్య, స్వరార్చన నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్, అంతర్జాతీయ కూచిపూడి కళాకారిణి బి.పి.లిపికారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ఎయు వీసీ ఆచార్య గొల్లపల్లి నాగేశ్వరరావు తన చాంబర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం లిపికారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో 108 ప్రదర్శనలు ఇవ్వడమే తన జీవిత ఆశయమని అన్నారు. ఈ నెల 6న సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న నృత్య స్వరార్చనకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు సాడి తిలక్ కుమారి, కంబాపు భావనా రెడ్డి, ఎస్. జీవనప్రియ పాల్గొన్నారు.

# రెల్లి వీధి గ్రామ సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు

డాబాగార్డెన్స్: జీవీఎంసీ, 18 వ వార్డు, చిన్న వాల్తేర్ లోని రెల్లి వీధి కు చెందిన హరిహర బాల రెల్లి యువజన సంఘం రిజిస్టర్డ్ నెంబర్ 65 / 83 కు నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ సంఘం కు ప్రెసిడెంట్ గా డాక్టర్. చెన్న గౌరీ శంకర్, ఉపాధ్యక్షుడుగా చెన్న రమేష్, కార్యదర్శిగా ఆకుల గోవిందరావు, సహాయ కార్యదర్శిగా నీలపు రామక ృష్ణ, కోశాధికారిగా చెన్న సత్యసాయి వెంకటరత్నం, మెంబర్లుగా కుప్పిలి నారాయణరావు, చెన్న నాగరాజు, సిరం శెట్టి గురుమూర్తి, ఆకుల చంద్రశేఖర్ తదితరులు నూతనంగా ఏర్పాటు అయినట్టు సంఘం పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం శ్రీ మరిడిమాంబ ఉత్సవాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వ హించి తమ రెల్లి వీధి గ్రామ పేరు ప్రతిష్టలు నలుమూలల వ్యాపించే విధంగా, గ్రామంలో సామరస్యతను కాపాడి విద్య, క్రీడల్లో ప్రోత్సాహకాలను అందించే విధంగా పని చేస్తామని సంఘం అధ్యక్షుడు డాక్టర్. చెన్న గౌరీశంకర్, పాలకవర్గ సభ్యులు చెన్న నాగరాజు, కుప్పిలి నారాయణరావు తదితరులు పేర్కొన్నారు.

# సుహాసిని ఆనంద్‌కు ప్రచారంలో బ్రహ్మరధం



డాబా గార్డెన్స్: విశాఖ తూర్పు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుహాసిని ఆనంద్ కు ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గురువారం సుహాసిని ఎన్నికల ప్రచారాన్ని తూర్పు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుహాసిని మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తూర్పు నియోజకవర్గ అభివ ృద్ధికి శక్తివంచన లేకుండా క ృషిచేస్తానని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి సాధించేందుకు తన వంతు తోడ్పాటును అందిస్తానన్నారు. నరేంద్ర మోడీ తోటే దేశం అభివ ృద్ధి పథంలో నడుస్తోందని ఆమె ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొని సుహాసిని ఆనంద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ నినాదాలు చేశారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు అమలు



నర్సీపట్నంః రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యపడిందని టీడీపీ అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. మండలంలో గురువారం గుందొరపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు తారురోడ్లు ఏర్పాటు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ప్రజలు అభివృద్ధి చేస్తున్న టీడీపీని ఆదరించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులను గాలికొదిలి ప్రచారాల్లో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్త

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

గొలుగొండః ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారంలో పాల్గనకూడదని ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నర్సీపట్నం ప్రాజెక్టు సిడిపిఒ ఎం.శ్రీకళ ఆధ్వర్యంలో పని చేస్తున్న గొలుగొండ మండలం గొలుగొండ సెక్టార్ ఏఎల్‌పురం నాల్గో అంగన్వాడీ సెంటర్ కార్యకర్త ఎ.మంగతాయారు అంగన్వాడీ కేంద్రం విధులను ఎగొట్టి ఎగనామం పెట్టి అయ్యన్నపాత్రుడు టీడీపీ ప్రచారంలో పాల్గన్నారు. ఈ విషయాన్ని స్థానిక విలేకరులు ఫొటోలు, వీడియోలు తీయడం చూసి పరుగులు పెట్టారు. ఇదే విషయాన్ని అక్కడున్న గ్రామస్థులు, ఇతర సభ్యులు సిడిపిఒకి ఫిర్యాదు చేశారు. దీంతో సిడిపిఒ చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు చేసిన వారికి తెలిపారు. 24 గంటలు గడుస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిడిపిఒ నిర్లక్ష్యంపై గ్రామస్థులు ఆగ్రహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గంటే అంగన్వాడీ కార్యకర్తగా రాజీనామా చేసి వెళ్లవచ్చునని అంటున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి ఐసిడిఎస్ అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా నూకాలమ్మ జాతర

యలమంచిలి రూరల్ః మండలంలోని సోమలింగ పాలెం, జంపపాలెం, తుంగల పాలెం, కొక్కిరాపల్లి గ్రామాల్లో గురువారం నూకాలమ్మ అమ్మ వారి జాతరను ఘనంగా నిర్వహించారు. కొత్త అమావాస్య సందర్భంగా ఆయా గ్రామాల్లో అమ్మవారి జాతరను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.

## ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు

రోలుగుంటః మండలంలో ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఈవోపిఆర్‌డి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల హడావిడి నేపథ్యంలో కొంత అంతరాయం కలిగినా ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 71శాతం వసూలు చేశామన్నారు. మండలంలోని 21 పంచాయతీల్లో రూ.54.11లక్షలు వసూలు చేయాలని లక్ష్యంగా కాగా ప్రస్తుతం నేటికి రూ.38.41లక్షలు వసూలు చేశామన్నారు.దానికి ఎన్నికలతో పాటు సిబ్బంది కొరత కారణం కూడా ఉండటంతో కొంత వసూళ్లల్లో జాప్యం జరిగిందన్నారు. కాగా పంచాయతీ కార్యదర్శులు కూడా పూర్తిగా ఎన్నికల విధుల్లో ఉండిపోవడంతో వసూళ్లు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారం రోజుల నుంచి ఆస్తి పన్ను వసూలు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ నెల 11న ఎన్నికలు పూర్తి కాగానే శతశాతం పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి.

# అయ్యన్న గెలుపు కోరుతూ ప్రత్యేక పూజలు

నాతవరంః నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గెలుపును ఆకాంక్షిస్తూ గురువారం చమ్మచింత గ్రామానికి చెందిన ఎంపిటిసి కాశపు నూకరాజు ఆధ్వర్యంలో తాండవలో ఉన్న నల్లగొండమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈవీఎం నమూనాను అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిపి నూకరాజు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన అయ్యన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అయ్యన్నకు భారీ మెజార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజ్ సిస్టం, కంపోస్ట్ తయారీకి ప్రాధాన్యత

**- క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజ్ సిస్టం పనులు వేగవంతం చేయండి**

**-చెత్త నిల్వ తరలింపు కేంద్రాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దండి**

**- సంపద కేంద్రాలుగా సాలిడ్ వేస్ట్ కేంద్రాలు**

విశాఖపట్నం : క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజ్ సిస్టం పనులను వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఐదవ జోన్ గాజువాక చెత్త నిల్వ, తరలింపు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భమగా మాట్లాడుతూ మూడవ జోన్ యం.యస్ఈఎఫ్-3లో క్లోజ్డ్ కంపేక్షన్ సిస్టం అమలు పరచడం ద్వారా చెత్తకు మోక్షం లభించినట్లయిందని అభిలషించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు గతంలో చెత్త నిల్వ, బదిలీ కేంద్రం వలన ఎదురవుతున్న సమస్యలపై అసంతృప్తి ఆందోళన వ్యక్తం చేశారని - సమస్య పరిష్కారానికి, మురుగు, మురికివాసన, ఈగలు దోమలు లేకుండా చెత్త తరలింపు జరుగుతోందని, ఏ రోజు చెత్తను వెంటవెంటనే తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గాజువాకలో క్లోజ్డ్ కంపేక్షన్ సిస్టం యంత్రాలను రెండింటిని ఏర్పాటు చేయడానికి పనులు కొనగసాగుతున్నాయని, వాటిని వేగవంతం చేయాలని ఏ.యం.ఓ.హెచ్ డా.ధవళభాస్కరరావును ఆదేశించారు. అదేవిధంగా 60 టన్నుల కెపాసిటీ కలిగిన కంపోస్ట్ తయారీ కేంద్రం పనిచేస్తోందని, అక్కడ తయారైన కంపోస్ట్‌ను కేజి ఒక్కంటికి రూ.2ల చొప్పున అమ్మకాలు చేస్తున్నట్లు ఏ.యం.ఓ.హెచ్ తెలిపారు. చెత్త నిల్వ, తరలింపు కేంద్రాలను క్లోజ్డ్ కంపేక్షన్ విధానం ద్వారా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అభిలషించారు. ఇదేవిధంగా ముడసర్లోవలో కూడా రూపొందిస్తున్నందున చెత్తకు పుల్‌స్టాప్ పడుతుందని, సమస్యలు ఉత్పన్నం కావని పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ కేంద్రాలను సంపద కేంద్రాలుగా మార్పుచేయడం లక్ష్యం కావాలని అభిలషించారు.పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇ ప్రసాదరాజు, ఇ.ఇ రాయలబాబు, వేణుగోపాల్, ఏయంఓహెచ్ డా.ధవళభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమిలి నూకాలమ్మ అనుపోత్సవం



భీమునిపట్నంః .భీమిలి శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలులో బాగంగా అమ్మవారి అనుపొత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుండి అమ్మవారుని దర్శించు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కొలహలంగా మారింది. ఈ సందర్భంగా ఆలయ ఈ.ఓ. కీర్తి శ్రీనివాస్ గురువారం భీమిలి ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆలయ జాతరకి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లాలో వివిధ ఆలయాల నుంచి సుమారు 70 మంది ఉద్యోగులను ఇక్కడకు విధుల నిమిత్తం రప్పించామన్నారు.

అంతే కాకుండా సుమారు 100 మంది స్వచ్ఛంధ సేవకులు విధులలో పాల్గొంటున్నారని చెప్పారు. చిన్న పిల్లలకు, భక్తులకు ఇబ్బంది లేకుండా బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేసామని అన్నారు. గురు, శుక్ర వారాలలో సుమారు 20 వేల మంది , శని వారం ఉగాది రోజు 40 వేల మంది వరకూ భక్తులు రావొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీ, ఆలయ అభివ ృద్ధి కమిటీ, అర్చకులు, ప్రెస్ , మరియు గ్రామ ప్రజల సహకారంతో ఈ పండగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ మంగిపూడి శ్రీధర్ కూడా పాల్గొన్నారు.

**అమ్మవారి చరిత్రతో కూడిన మినీ బ్రోచర్ అవిష్కరణ**

భీమిలీ నూకలమ్మ జాతర సంద్భంగా గురువారం అమ్మవారి అనుపు ఉత్సవం సందర్బంగా భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఆలయ విశేషాలు మరియు అమ్మవారి చరిత్రతో కూడిన మినీ బ్రోచర్‌నూ ప్రజ్వల డెంటల్ క్లీనిక్ నిర్వాహకులు డాక్టర్ కే.ప్రవీణ , ముమ్మిడిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ కీర్తి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కదిరి జగన్నాధం, ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, కలిగొట్ల బాబ్జి పాల్గొన్నారు.

# నర్సీపట్నం జనసేన ఎంపి అభ్యర్ధి ప్రచారం



నర్సీపట్నంః జనసేన అనకాపల్లి ఎంపి అభ్యర్థి చింతల పార్థసారధి గురువారం నర్సీపట్నంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక జీపులో తిరుగుతూ గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి లేని పాలన రావాలంటే పవన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. గత ప్రభుత్వాల పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు. ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. కావున తనకు ఓటు వేయాలని ఎంపిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేగి దివాకరరావు, సిపిఎం నాయకులు డి.సత్తిబాబు, బిఎస్పీ నాయకులు నేతల నాగేశ్వరరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న రాజ్యం జగన్‌తోనే సాధ్యం

కొయ్యూరుః రాజన్న రాజ్యం మళ్లీ రావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గ అభ్యర్థి కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం కొయ్యూరు మండలం చింతలపూడి, మాకవరం, లుబ్బర్తి, కొయ్యూరులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ప్రచారం చేస్తూ వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే వైయస్.జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు రమేష్, అప్పన రమణ, గాడి సత్తిబాబు, గోకిరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి మండలంలో టీడీపీ ఇంటింటి ప్రచారం

యలమంచిలి : తెలుగుదేశం పార్టీ అభ్యర్థిలు ఎంపీ ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ కుమార్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ మహిళాల అధ్యక్షురాలు లాలం రజనీ, టీడీపీ సినియర్ నాయకులు ఎం.పి.పి విజయ్‌బాబు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు అధ్వర్యంలో యలమంచిలి మండలం బయ్యవరం, పేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆనంద్ కుమార్, పంచకర్ల గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కె. నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు గంజీ శ్రీనువాసరావు, డ్వాకా సంఘల మహాళలు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

# నిర్ణయాత్మక శక్తి

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు దేశం విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నది. కొద్దిరోజు ల్లో జరుగబోయే సాధారణ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీలకు అనుకూల పవనాలు వీస్తున్న దాఖలాలు కనిపించటం లేదు. మరోవైపు ఏ ఒక్క జాతీయ నేత కూడా దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో తనదైన జనాకర్షణ శక్తితో తమ పార్టీని విజయతీరాలకు నడిపిస్తాడనే ఆశాభావం ఆయాపార్టీల రాష్ట్రస్థాయి నేతల్లోనే కనిపించటం లేదు. గత వైభవాల పునాదుల్లోంచి మాత్రమే కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు గాలిమేడలు కట్టడానికి ప్రయత్నిస్తున్న తీరు కనిపిస్తున్నది. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోంచే మునుపెన్నడూ లేనిస్థాయిలో ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యం పెరిగిందన్న ది వాస్తవం. ఈ నేపథ్యంలోంచే తెలంగాణలో టీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చెబుతున్న రాజకీయ పునరేకీకరణ, సమీకరణ శక్తి ప్రాధాన్యం అవగతం చేసుకోవాలి. ఇవ్వాళ తెలంగాణలో సారు-కారు-పదహారు అన్న నినాద సారాంశాన్ని అర్థం చేసుకోలేక ఈ మాత్రం సంఖ్యాబలంతో కేంద్రంలో ఏం చేయగలుగుతారని ప్రశ్నిస్తున్నారు. దేశంలో నెహ్రూ, ఇందిర శకం ముగిసిన తర్వాత ఒక అరుదైన సందర్భాల్లో తప్పితే ఏ జాతీయ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించి కేంద్రంలో అధికారం చేపట్టిన పరిస్థితి లేదు. ఇందిరాగాంధీ హత్య తర్వాత ఏర్పడిన సానుభూతి వెల్లువలో రాజీవ్‌గాంధీ 415 సీట్లు సాధించి అఖండ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో ప్రత్యేక పరిస్థితుల్లో నరేంద్ర మోదీ నేత ృత్వంలో బీజేపీ 282 సీట్లు గెలుచుకొని అధికారానికి అవసరమైన సంపూర్ణ మెజారిటీని సాధించింది. అయితే ఇది ఒక ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో జనాకర్షక నినాదం వెలుగులో అధికారాన్ని చేజిక్కించుకున్నారన్నది గమనార్హం. దశాబ్దంన్నర కాలంగా దేశవ్యాప్తంగా ఏ పార్టీ సంస్థాగత నిర్మాణాలతో ప్రభావం చూపుతున్న దాఖాలాలు లేవు. జాతీయ పార్టీలుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్, బీజేపీ రెండూ ఉత్తరాదిపార్టీలు గా మిగిలిపోయిన స్థితి ఉన్నది. ఇప్పుడైతే ఈ పార్టీలు పార్లమెంటులోని మొత్తం 545 సీట్లలో 270 నుంచి 300 సీట్ల కోసం తంటాలు పడుతున్నాయి. ఇక ఉత్తరాదిలోనూ ఎస్పీ, బీఎస్పీ లాంటి పార్టీలతో సవాళ్లను ఎదుర్కొంటున్నా యి. 2009 ఎన్నికల మాదిరిగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ పుంజుకోగలిగితే కాంగ్రెస్ పునరుత్థానం చెందినట్లే. ప్రస్తుత బీజేపీ పరిస్థితి చూస్తే 150 సీట్లు గెలుచుకోవటం గగనంగానే కనిపిస్తున్నది. 80 లోక్‌సభ స్థానాలు ఉన్న యూపీలో ఇప్పటికే ఎస్పీ, బీఎస్పీ కలిసి పోటీ చేస్తున్నాయి. అక్కడ గత ఎన్నికల్లో 71 స్థానాలు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడక్కడ ఎదురుగాలి ఎదుర్కొంటున్నది. 42 స్థానాలున్న పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీ ప్రభావం స్పష్టమే. అయి తే ఇక్కడ ఎలాగైనా మెజారిటీ స్థానాలు దక్కించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. ఇక 40 స్థానాలు ఉన్న బీహార్‌లో ఆర్జేడీ (కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలను కలుపుకొని) బలమైన పోటీ ఇవ్వడం ఖాయం. అలాగే 21 స్థానాలు ఉన్న ఒడిషాలో నవీన్ పట్నాయక్ నేత ృత్వంలోని బీజూ జనతాదళ్‌కు ఈసారి చెక్ పెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. కానీ అది ఎంతవరకు సాధ్యమౌతుందో చూడాలి. ఇక తమిళనాడు, మహారాష్ట్ర లో ప్రాంతీయ పార్టీల సహకారం లేకుండా ఒంటరిగా పోటీచేసే స్థితిలో జాతీయపార్టీలు లేవు. ఇక బెంగాల్, ఒడిషా, యూపీ, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల హవా కొనసాగుతున్నది. ఏ లెక్కన చూసినా ప్రాంతీయ పార్టీల సంఖ్యాబలం 220 దాటే పరిస్థితి కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే రాబోయే లోక్‌సభ సంఖ్యాబలంలో ఒక్క ఎంపీ సీటు కూడా నిర్ణయాత్మకంగా మారబోతున్నది. ఈ నేపథ్యం నుంచే ఫెడరల్ ఫ్రంట్ నినాదం తెరమీదికి రావటాన్ని చారిత్రకాంశంగా భావించాలి. అందుకే కేసీఆర్ చెబుతున్న ఫెడరల్ ఫ్రంట్‌కు ఎన్నికల తర్వాత అనుకూల పరిస్థితులు మరింత పెరిగే పరిస్థితులున్నాయి. ఇది వ్యక్తిగత రాజకీయాలు పునాదిగా చేసుకొని చెబుతున్న మాట కాదు. సంకీర్ణ యుగంలో అనివార్యంగా ఏర్పడుతున్న రాజకీయ అవకాశాలు. ఎన్నికల తర్వాత సంకీర్ణ ప్రభుత్వమే రావచ్చు అన్న చర్చ బలంగా నడుస్తున్నది. అయితే సంకీర్ణ రాజకీయాలను నడుపటానికి కావలిసిన ఓపిక, అందర్నీ సమాన ప్రతిపత్తితో కలుపుకుపోయే విశాల భావాలు అటు రాహుల్‌గాంధీలోనూ, ఇటు నరేంద్ర మోదీలోనూ కనిపించటం లేదు. కాం గ్రెస్ రెండుసార్లు సంకీర్ణ ప్రభుత్వాలు నడిపిన తీరు, గత ఐదేండ్లుగా మోదీ అనుసరించిన విధానం కారణంగా నమ్మదగిన రాజకీయ మిత్రపక్షమంటూ లేని పరిస్థితి ఏర్పడి ఉన్నది. కాంగ్రెస్‌కు అవినీతి కుంభకోణాలు కారణమైతే, బీజేపీకి మోదీ అనుసరించిన వ్యక్తివాద అహంకార ధోరణి ఫలితంగా ఎవరూ దరిచేరని స్థితి ఏర్పడి ఉన్నది.

# గెలుపే లక్ష్యంగా పీలా ప్రచారం



అనకాపల్లి : గెలుపే లక్ష్యంగా పీలా వార్డులో పర్య టిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తెదేపా అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్ధి పీలా గోవింద సత్యనారాయణ గవరపాలెంలో 25, 26 వార్డు పరిధిలో గల నూకాలమ్మ గుడి రజకుల కోలనీ, పెదరామస్వామి కోవెల, సంతబయల ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. పీలా ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈసందర్బంగా పీలా మాట్లాడుతూ గతంలో ఈ ప్రాం తంలో కరెంట్ కోతలు ఎక్కువగా ఉండేవని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఈ ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి, కరెంట్ కోతనలు అరికట్టామన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన ఐదేళ్ల అభివృద్దిని ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. అనకాపల్లి అభివృద్దిని చూసి రానున్న ఎన్నికల్లో మీ అమూల్య మైన రెండు ఓట్లు తెలుగుదేశం గుర్తు సైకిల్ పై వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీ అభ్యర్ధిగా ఆనంద్ కుమార్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తేదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, బిఎంఎస్‌ఎకే జోగీ నాయుడు, డాక్టర్ నారాయణ రావు, ఆడారి జగన్నాధరావు, మళ్ల సత్య నారా యణ, కాండ్రే గుల రాజు, మళ్ల రాంబుజ్జి, కొయిలాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను గెడ్డలు, కాలువల్లో వేసే అలవాటు మానండి

## -కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : చెత్తను గెడ్డలు, కాలువలలో వేసే అలవాటు మాన్పించాలని జివిఎంసి కమిషనర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. నాలుగవ జోన్ 31 వ వార్డు రైల్వే న్యూకాలనీ, టి.యస్.ఎన్ కాలనీలలో గురువారం పర్యటించి పలు సూచనలు చేశారు. రహదారులను సక్రమంగా పరిశుభ్రం చేయాలని, రోడ్ మార్జిన్లు నిర్వ హిం చాలని సూచించారు. రైల్వే న్యూకాలనీ మసీదురోడ్‌లో కాలువ నిర్మాణం, పుట్‌పాత్‌ల ఏర్పాటు నిబంధనలనను సరించి నిర్వహించాలని కోరారు. యుజిడి లైన్లు పొంగు తున్నందున సిల్ట్ తోలగించేలా చర్యలు తీసు కోవాలని పేర్కొన్నారు. అదేవిదంగా గెడ్డలు, కాలువలలో పూడిక తోలగించాలని కోరారు. తడి-పొడి చెత్తను విడివిడిగా అందించేలా చూడాలని, తులసి బృందావనం, అయ్యం కలపేలస్, సాగర్ రెడిడెన్సీ లలో తడి-పొడి చెత్తను వేరుగా నిల్వచేసి ఇస్తున్న అపార్ట్‌మెంట్ వాసులను అభినం దించారు. ధర్మకోల్, టైలరింగ్ మెటీరియల్‌ను గెడ్డలలో వేయవద్దని, పారిశుధ్య కార్మికులకు అందజేయాలని కోరారు. వార్డులలో మురుగు నీరు ప్రవహించేలా చూడాలని, కాలువలలో చెత్తను తోలగించడం ద్వారా దోమల ఉత్పత్తికి అవకాశం లేకుండా చూడాలని పేర్కోన్నారు.పర్యటనలో జోనల్ కమి షనర్ రమణమూర్తి, ఇ.ఇ నరశింహారావు, ఏ.యం.ఓ.హెచ్ రాజేష్, ఏసిపి రామలింగారెడ్డి, టి.పి.ఓ వెంకటెశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పట్నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## నిర్దేశించిన సమయంలోగా గృహనిర్మాణాలు పూర్తి చేయాలి : -కమిషనర్ హరినారాయణ

విశాఖపట్నం : నిర్దేశించిన సమయంలోగా అన్ని గృహనిర్మాణ సముదాయాలు పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. అనకాపల్లి జోన్ సత్యనారాయణపురం, కోండకోప్పాకలలో షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన గృహ సముదాయాలను గురు వారమ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు నాణ్యతాపరంగా బాగున్నాయని, వేగవంతం చేయాలని యు.ఎన్.సి-యస్.వి.సి సంస్థ ప్రతినిధులను, ఏ.పి టిడ్‌కో ప్రతినిధులను ఆదేశించారు. గృహాల నిర్మా ణంతో బాటు అన్ని మౌళికసదుపాయాలు రోడ్లు, డ్రెయిన్లు, త్రాగునీరు, లైటింగ్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం అనకాపల్లిలో 2.5 కి.మీ డ్రెయిన్ డిసిల్టెషన్ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

మే నెలాఖరు నాటికి డ్రెయిన్‌ను డీసిల్ట్ చేసి పనులు పూర్తి చేయాలని యస్.ఇ ప్రసాద రాజును ఆదేశించారు. పర్యటనలో యుసిడి పిడి డి.శ్రీనివాసన్, అదనపు పిడి చక్రధరరావు, యస్.ఇ వి.ప్రసాదరాజు, టిడ్‌కో, టాటా ప్రాజెక్ట్స్ ప్రతినిధులు, జోనల్ కమిషనర్ రాము పాల్గొన్నారు.

# పూడిమడకలో జనసేన ప్రచార జోరు



అచ్యుతాపురం :జనసేన ప్రచార జోరు పెంచింది .మండలంలో గురవారం యలమంచిలి నియోజకవర్గ జనసేన అభ్యర్థి సుందరపు విజయ కమార్ జనసైనికులుతో కలిసి పూడిమడకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . సుందరపుకు జనసైనికులు,మహిళలు పూల వర్షంతో స్వాగతం పలికారు .సుందరపు మట్లాడుతూ మత్స్యకారులకు అభివ ృద్ధి చెందాలంటే గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు .సుందరపుతో పూడిమడక జనసైనికులు పాల్గొన్నారు.

# మార్టూరులో ఇంటింటికి పీలా సతీమణి



అనకాపల్లి : మండలంలో మార్టూరు గ్రామంలో అనకా పల్లి తెలుగుదేశంపార్టి అభ్యర్ధి పీలా గోవిందసత్యనారాయణ సతీమణి విజయలక్ష్మి ఇంటింటికి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగురైతు జిల్లా నాయకులు పోల్నాటి అప్పారావు ఆద్వర్యంలో ఈ ప్రచారం జరిగింది. ఈసందర్బంగా ముందుగా పోల్నాటి అప్పారావు సతీమణి మాజీ జెడ్పీటీసీ లక్ష్మి, పీలా సతీమణికి స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. బొట్టుపెట్టి ఓట్లను అభ్యర్దించారు. తెలుగుదేశంపార్టీ తరపున పోటీ చేస్తున్న అసెంబ్లీ పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్దులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సలాది చంద్రవతి, గ్రామం లోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటేయండమ్మా..!

## —— కె.కె.రాజు సతీమణి సుమ వినూత్న ప్రచారం



సీతమ్మధారః ఉండమ్మా.. బొట్టుపెడతా.. అంటూ శుభకార్యాలకు బంధువులను, స్నేహితుల్ని ఆహ్వానించడం తెలుగువారి సంప్రదాయం. దాన్ని ఎన్నికల వేళలో ఓటేయండమ్మా.. బొట్టుపెడతా.. అంటూ మార్చుకోవచ్చేమో..! విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కె.కె.రాజు తరపున ఆయన సతీమణి కె.సుమ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమ బంధుగణంతో కలిసి నియోజకవర్గంలోని వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. నూకాంబికా మహిళా సేవాసంఘం ఆధ్వర్యంలో 38వ వార్డు సాయిరాంనగర్, సత్యానగర్, 35వ వార్డులోని కస్తూరినగర్, మధుసూధన్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పార్టీ గుర్తు సీలింగ్ ఫ్యాన్‌పై ఓటేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. అపార్టుమెంట్లు, ఇళ్లల్లో ఉండే మహిళల్ని కలిసి, నుదుట బొట్టుపెట్టి మరీ ఓట్లు అడుగుతుండటం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.

# చంద్రబాబు పాలనలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి

## వైకాపా గౌరవ అధ్యక్షురాలు వైఎస్. విజయమ్మ



రావికమతంః చంద్రబాబు పాలనలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్. విజయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి రావికమతంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. దివంగత మహానేత రాజశేఖరరెడ్డి గారి పాలనలో మహిళలను అన్ని రంగాల్లో భాగస్వామ్యులుగా చేశారన్నారు. నాగార్జున యూనివర్సిటీలో రిషితేశ్వరి వేధింపుల గురై చనిపోతే ప్రభుత్వం నిందితులకు కొమ్ము కాసిందన్నారు. కాల్ మనీ సెక్స్ రాకెట్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

మహిళ ఎమ్మార్వోపై టీడీపీ ఎమ్మెల్యే దాడి చేస్తే చర్యలు ఉండవని, మహిళలపై దాడులలో దేశంలోనే ఏపీ 8వ స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయని విజయమ్మ పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో చంద్రబాబు ఉద్యోగాలకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్ జగన్ అధికారంలోకి రావాలన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వస్తే ఎక్కడ వైద్యం చేయించుకున్నా ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తారన్నారు. గిరిజనులు భూములకు పట్టాలు ఇస్తారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తారన్నారు.

జగన్ అధికారంలో రాగానే చోడవరం షుగర్ ఫ్యాక్టర్టీని లాభాల్లోకి తెచ్చుకుందామని, సాగునీటి కాలువలను ఆధునీకరణ చేసుకుందాం. మంచినీటి సమస్యను పూర్తిగా పరిష్కరించుకుందామన్నారు. చెరకు రైతులకు జగన్ గిట్టుబాటుధర కల్పిస్తామన్నారు. కావున ఈ ఎన్నికల్లో వైసిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, ఎంపీ అభ్యర్థి సత్యవతిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపి అభ్యర్థి సత్యవతి, నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్రాంతి లేకుండా పార్టీ విజయానికి కృషి చేయండి

## బూత్ కన్వీనర్లతో ఎన్నికల పరిశీలకులు



సీతమ్మధారః విశాఖ ఉత్తర నియోజక వర్గం లోని 11, 14, 38వ వార్డుల్లో వార్డు అధ్యక్షులు, బూత్ కన్వీనర్లతో పార్టీ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఎమ్మెల్సీ కంతేటి సూర్యనారాయణ రాజు భేటీ అయ్యారు. ఆయా వార్డుల పరిధిలో పార్టీ ప్రచారం, ఎన్నికల సమాయత్తతపై చర్చించారు. ఎన్నికలు ముగిసేవరకు విశ్రాంతి, విరామం లేకుండా పార్టీ విజయానికి క ృషి చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో 11వ వార్డు నుంచి వార్డు అధ్యక్షుడు ఎల్లాజీరావు, 14వ వార్డు అధ్యక్షులు గుడ్ల రమణి, మాజీ కార్పొరేటర్ గుడ్ల భాస్కర రెడ్డి, 38వ వార్డు అధ్యక్షుడు బొడ్డు ఎర్రినాయుడు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# చేయీ చేయీ కలిపి..

- కేకే రాజుతో ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, చొక్కాకు భేటీ
- ఉత్తర నియోజకవర్గ ఎన్నిక ప్రచారంపై సమీక్ష



సీతమ్మధారః వైఎస్సార్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుతో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నిక పరిశీకుడు ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణరాజు, ఉత్తర నియోజకవర్గ ఎన్నిక పరిశీకుడు చొక్కాకు వెంకటరావు భేటీ అయ్యారు. గురువారం ఉదయం పార్టీ ఉత్తర నియోజకవర్గ కార్యాయంలో సమావేశమయ్యారు. వార్డువారీ ఇప్పటి వరకు అనుసరించిన ఎన్నిక ప్రచార సరళి, ఇక ముందు చేయాల్సిన ప్రచార షెడ్యూల్‌పై చర్చించారు. అన్ని బూత్‌కు పార్టీకి నిబద్ధులైనవారిని కన్వీనర్లుగా, ఏజెంట్లుగా నియమించేలా చూడాన్నారు. స్థానిక కేడర్, పార్టీ అభిమాను ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారంతో సంబంధంలేకుండా.. తమ పరిధిలోని ప్రతి వీధికీ వెళ్లి పార్టీ తరపున ప్రచారం చేసేలా కార్యాచరణపై చర్చించారు. అంతకు ముందు ప్రముఖ సినీనటి రమ్యశ్రీ పార్టీ కార్యాయంలో కె.కె.రాజును కలిశారు. పార్టీలో చేరేందుకు వచ్చిన స్థానిక మహిళా కార్యకర్తను కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# హితుడా.. విజయం మనదే..



విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చొక్కాకుల రాకతో నూతన ఉత్సాహం అలుముకుంది. ఉత్తర నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా, సంఘ సేవకుడిగా ప్రజల మన్ననలు అందుకుంటూ తమదైన శైలిలో బలమైన పార్టీ క్యాడర్‌ను సంపాదించుకున్న చొక్కాకుల వెంకటరావు ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకునిగా బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం నియోజకవర్గంలోని కేకే రాజు కార్యాలయానికి వెళ్లి ఉత్తర నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ఎత్తులకు పైఎత్తులు, సమీక్షలు, సమీకరణలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగుర వేస్తూ కేకే రాజు ఎమ్మెల్యేగా విజయం సాధించేందుకు తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చొక్కాకుల వెంకటరావు తెలియజేశారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## టీడీపీ భారీ బైక్ ర్యాలీ

పెద్దాపురం : ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి చినరాజప్ప ఆధ్వర్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చినరాజప్పతో పాటు, కాకినాడ పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి సునీల్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఆంజనేయ స్వామి గుడి వద్ద జరగిన సమావేశంలో చినరాజప్ప మాట్లాడుతూ నియోజక వర్గంలో జరిగిన ఈ బైక్ ర్యాలీలో జి.రాగంపేట, గోరింట, వడ్లమూరు, పులిమేరు, దివిలి, తిరుపతి, మర్లాశ, కాండ్రకోట, సిరివాడ, గుడివాడ గ్రామాలలో కార్యకర్తలతో పర్యటించి ప్రజలను కలుసుకోవడం జరిగిందని చినరాజప్ప తెలిపారు. ఈ పర్యటనలో ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛంధంగా వచ్చి తెలుగుదేశం పార్టీకి తమ ఓటు వేయగలమని భరోసా కల్పించి, ఆశీర్వదించారని చినరాజప్ప తెలిపారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమమే తిరిగి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కారణమని తెలిపారు. జగన్, కేసిఆర్, మోడీలు కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని కేసుల నుండి, కాపాడుకోవడానికే జగన్, మోడీని ప్రశంసిస్తున్నారని, అందరూ కలిసి చంద్రబాబు అభివృద్ధి పథంలో నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అన్యాయం తలపెట్టారని, జగన్‌ని నమ్మరాదని చినరాజప్ప తెలిపారు.

కాకినాడ టీడీపీ అభ్యర్థి సునీల్ మాట్లాడుతూ అప్పుల రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అనేక అవస్తులు పడి అభివృద్ధి పథంలో చంద్రబాబు నడుపుతున్నారని, ప్రజల సంక్షేమం కోరుతున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబును తిరిగి గెలిపించాలని సునీల్ కోరారు. ఈ బైక్ ర్యాలీలో భారీ ఎత్తున సుమారు 2 వేల మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీలో ఛైర్మన్ సూరిబాబు, ముత్యాల వీరభద్రరావు, సుబ్బారావు, జెడ్పీటీసీ శివనాగరాజు, బొడ్డు బంగారుబాబు, పట్టణ అధ్యక్షుడు రంది సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు నామాన రాంబాబు, బొడ్డు వెంకన్న, కళాకారుడు గీతంరాజు, కురుపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

యానాం : ఆలిండియా నమడు రాజ్యం కాంగ్రెస్ అభ్యర్థి డా.కె.నారాయణసామికి అత్యధిక ఓట్లు వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని యానాంశాఖ అధ్యక్షులు మల్లాడి శ్యాముల్ అన్నారు. స్థానిక హైస్కూల్ రోడ్డులో ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని ఆ పార్టీ ప్రముఖుడు దుగుదుర్తి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్యాముల్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిలా ఉత్సాహంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు కనకాల రాందాసు, దుర్గా ప్రసాద్, ఎన్.ఆర్ ప్రతినిధులు చింతలపూడి సత్యనారాయణమూర్తి, మెల్లం సత్యనారాయణ, తిరికోటి నాగేశ్వరరావు, కిమిడి బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్.కాంగ్రెస్ అభ్యర్థి విజయం తథ్యం : మల్లాడి శ్యాముల్

యానాం : పుదుచ్చేరి పార్లమెంటు ఎన్నికలలో ఎన్ఆర్. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డా.కె.నారాయణసామి విజయం సాధించడం తథ్యమని యానాం శాఖ అధ్యక్షుడు మల్లాడి శ్యాముల్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం దరియాతిప్ప, సీతారామనగర్, దొమ్మేటిపేటలలో రోడ్‌కార్నర్ సభలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం ఎన్.రంగసామి యువ కుడైననారాయణసామి టిక్కెట్ ఇచ్చి యువత అధిక ప్రాధా న్యత ఇచ్చారన్నారు. ముసలి వారు రాజకీయాల నుండి తప్పుకోవాలని, యువ తకు ప్రోత్సాహం ఇవ్వాలనే లక్ష్యంతో ఈ ఎన్నికలలో ఎన్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ పని చేస్తుం దన్నారు. ఈ ప్రచారంలో తిరికోటి భైరవస్వామి, దాసరి అప్పారావు, సత్యనారాయణ, చింతలపూడి సత్య నారాయణ మూర్తి, వందలాదిమంది కార్య కర్తలు, నాయకులు తద తరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది
తే 10.07.2018 ది ఉదయం సింహాచలం రైల్వే స్టేషన్ నుండి గోపాలపట్నం రైతు బజార్ కి మోటార్ సైకిల్ మీద వెళ్ళినప్పుడు, F 9750558 నెంబర్ గల నా పాస్‌పోర్ట్ పోయినది. దయచేసి దొరికిన వారు క్రింది ఫోన్‌నెంబర్‌కి తెలియపరచగలరు.
చిట్టిబొమ్మ జగదీశ్, S/o. రఘునాథ రావు, ఫోన్ నెంబర్: 9866332513

## ముత్రాసు కోలనీలో పర్యటించిన పరుచూరి



అనకాపల్లి : జనసేన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి పరుచూరి భాస్కర్ రావు పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ముత్రాసు కాలనీలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. గాజు గ్లాసు కే ఓటేసి గెలిపించ్చిలని కోరారు. అవినీతి లేని పాలన పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమన్నారు. పవన్ ముఖ్యమంత్రయితే రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరుగు తుందన్నారు. సిపిఐ సిపిఎం బీఎస్పీ పార్టీల మద్దతుతో ఆదర్శ వంతమైన పార్టీ తమదేనన్నారు. జన సైనికులు, నాయకులు తది తరులు పాల్గొన్నారు. అనంతరం కసింకోట మండలంలో ఉగ్గిన పాలెం నూకాలమ్మ పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. జన సైనికులు ఆయనకు సాదర స్వాగతం పలికారు.

## గణేష్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం




నాతవరం: వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్‌ను గెలిపించాలని గురువారం చమ్మచింత గ్రామ పంచాయతీలో వైసిపి నాయకులు మైనం వెంకటభాస్కర్, గోపి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి గణేష్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. శివారు గ్రామమైన పిఎన్‌డిపాలెంలో మైనం వెంకటభాస్కర్ సమక్షంలో టీడీపీ మాజీ వార్డు మెంబరు రాంబాబు తన అనుచరులతో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో అప్పన సత్తిబాబు, మాజీ సర్పంచ్ కొండబాబు, నానాజీ, అమ్మన్న, దివాణం, చంటి, నూకరాజు, అన్నవరం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌పై నిశితంగా పరిశీలించండి

పెద్దాపురం : సార్వత్రిక ఎన్నికలలో మైక్రో అబ్జెర్వర్లు పోలింగ్ నిశితంగా పరిశీలించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ, ఎన్ఎస్‌విబి వసంతరాయుడు సూచించారు. గురువారం ఆర్‌డిఓ కార్యాలయంలో నిర్వహించిన మైక్రో అబ్జెర్వర్ల శిక్షణా తరగతులలో ఆర్‌ఓ మాట్లాడుతూ నియోజకవర్గంలో 211 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేశామని, ఈ పోలింగ్ కేంద్రాలలో సమస్యాత్మక ప్రాంతాలలోని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సజావుగా జరిపేందుకు మైక్రో అబ్జెర్వర్లు పరిశీనల చేయవలసి వుంటుందని అన్నారు. ఈ నెల 11వతేదీన పోలింగ్ నిర్వహణలో భాగంగా మాక్ పోలింగ్ తదుపరి పోలింగ్ ప్రక్రియ నిబంధనల మేరకు జరగేలాగా చూడాలని ఆర్‌ఓ సూచించారు. ఈవిఎంలు, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలాగా చూడాలని మైక్రో అబ్జెర్వర్లను ఆర్‌ఓ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.గోపాలకృష్ణ, మైక్రో అబ్జెర్వర్లు పాల్గొన్నారు.

# అప్పన్న ఆలయంలో ఉగాది ఉత్సవాలు

- స్వామివారి పెళ్లిరాట ఉడుపుకార్యక్రమం,
- స్వామి ఆలయంలోనికి సూర్యకిరణాలు ప్రవేశించుట



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి (అప్పన్న) వారి అలయంలో శ్రీ వికారినామ నూతనసంవత్సర ఉగాది ఉత్సవాలు స్వామి ఆలయంలో ఘణంగా జరగనున్నాయి. ఉగాది నాడు ఉదయం స్వామీవారి కి విశేష అర్చన ఉగాది పచ్చడి నివేదన మంగళశాసనములు జరపబడును అనంతరం భక్తులకు స్వామి వారి ఉగాది పచ్చడి భక్తులకు పంపిణీ చేయుదురు. సాయంత్రం 4 గం లకు ప్రధాన అర్చకుని చే పంచాంగ పఠనం 4:30 గం లకు అప్పన్న వార్షిక కళ్యాణోత్సవంలో మొదటి ఘట్టంగా స్వామివారి పెళ్లిరాట ఉడుపు జరుగును. మరియు శ్రీ సూర్య నారాయణుని సూర్యకిరణాలు స్వామి సన్నిధానంలోకి ప్రవేశం చుట అనంతరం సాయంత్రం 5 గం॥లకు శ్రీ తెన్నేటి శ్రీనివాస శర్మచే నూతన సంవత్సర పంచాంగ పఠనం మరియు సత్కారములు దాతలకు విశిష్ట సేవాపురష్కరములు అందజేయుట, స్వామివారి గ్రామ తిరు వీధి మొదలగు ఉత్సవములు జరుగును గాని కనుక భక్తజనము యావన్మందీ ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి అశీస్సులు పొందాలని ఆలయ ఈఓ కె.రామచంద్రమోహన్ కోరారు.

## 6 నుండి రామనారాయణంలో వసంత నవరాత్రి మహోత్సవాలు



విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు శ్రీరామ వసంత నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నామని ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ అన్నారు. అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వానప్రతులను ఆవిష్కరించి మాట్లా డుతూ 6వ తేదీ ఉదయం పంచాంగ శ్రవణం, కలశస్థాపన, సాయంత్రం స్వర్ణ పుష్పార్చన, శ్రీకాకుళంకు చెందిన మెహర్ ప్రభాకర్ బృందంచే నృత్యప్రదర్శన, 7వ తేదీ సాయంత్రం బెంగుళూరుకు చెందిన రేఖా సతీష్ బృందంచే నృత్య ప్రదర్శన, 8వ తేదీ సాయంత్రం విజయనగరంకు చెందిన గీతారాణి బృందంచే గానకచేరీ, 9వ తేదీ సాయంత్రం విశాఖపట్నంకు చెందిన గణేష్ సత్యరాజ్ సంగీతా లయం వారి గానకచేరీ, 10వ తేదీ సాయంత్రం బెంగుళూరుకు చెందిన దివ్య శివ నారాయణ్ నృత్యప్రదర్శన, 11వ తేదీ సాయంత్రం బెంగుళూరుకు చెందిన మాస్టర్ ప్రణీత్‌రావ్ వేణుగానం, 12వ తేదీ సాయంత్రం విశాఖపట్నంకు చెందిన చందన డాన్స్ అకాడమీ నృత్యప్రదర్శన, 13వ తేదీ సాయంత్రం విశాఖకు చెందిన లక్ష్మీ సంగీత నృత్య శిక్షణాలయం వారిచే నృత్యప్రదర్శన, 14వ తేదీ సాయంత్రం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, 15వ తేదీ ఉదయం శ్రీసీతారాముల పట్టాభిషేకం, సాయంత్రం సహస్రదీపాలంకరణ, ఊంజల్ సేవ, గణేష్ సత్యరాజ్ సంగీతాలయం వారి కచేరీ, 17వ తేదీ రాత్రి పవళింపు సేవ ఉంటాయని భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం గావించాలని కోరారు.

ఈ సమావేశంలో సిఈఓ టి ఎల్ ఎన్ మూర్తి , పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరాజు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# హోరెత్తిస్తున్న 'సీతారాం' ప్రచారం



అనకాపల్లి .... అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గ్యాస్ సిలిండర్ గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సీతారాం ప్రచార పరంగా అమిత వేగంతో జనం మధ్యకు దూసుకుపోతున్నారు. అలాగే ఓటర్ల నుంచి కూడా ఆయనకు విశేష స్పందన లభిస్తోంది. గురువారం శారదానగర్, బిఆర్టీ కోలనీ, రామాపురం కోలనీ, కృష్ణాపురం, చింతనిప్పుల అగ్రహారం, చేనుల అగ్రహారం, కోడూరు, తదితర గ్రామాల్లో పర్యటించి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి రాజకీయాల్లో మంచి మార్పు కోసం ఈ సారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. తనను గెలిపిస్తే అన్ని సంక్షేమ పథకాలు ప్రజల పాదాల వద్దకు తీసుకెళ్లి అందజేస్తామన్నారు. స్థానికుడే నాయకుడు., నాయకుడే స్థానికుడు అనే నినాదంతో పోటీ చేసే జై అనకాపల్లి సేనను ప్రజలు ఆశీర్వదించి స్థానికతకు పెద్ద పీట వేయాలని ఈ సందర్భంగా సీతారాం కోరారు.

ఈ కార్యక్రమంలో షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్ రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు , శ్యామ్ లాల్, కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వ్యతిరేకులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పండి : మంత్రి మల్లాడి



యానాం : యానాం అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వివిధ పార్టీలఽకు చెందిన నాయకులకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. గురువారం జెజవాడ గార్డెన్స్, బీమ్‌నగర్, కోన, పెదిరెడ్డి గార్డెన్స్, యు.కె.వి.నగర్, కనకాలపేట, మత్స్యకార పేటలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.వైద్యలింగం విజయాన్ని కోరుతూ వేలాదిమంది నాయకులు, కార్యకర్తలతో రోడ్‌కార్నర్ సమావేశంలో మాట్లాడారు. యానాం అభివృద్ధికి 29 సం॥ల నుండి నిరంతరం అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామంలోకి రావడం ఓటుకు డబ్బులు ఇచ్చి కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమం పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. గతంలో ఎంపీలగా గెలిచినవారు ప్రజల దగ్గరకు ఏనాడు రాలేదన్నారు. ఎన్‌ఆర్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారో వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని, అలాగే యానాం అభివృద్ధికి కాంగ్రెస్ ఎంపీ నిధులు తీసుకువస్తారన్నారు. ఈ ప్రచారంలో దేవ ప్రసాద్, వెంకన్నబాబు, కొండబాబు, గణపతి, దవులూరి సత్తిబాబు, కాటంశెట్టి రామ్మూర్తి, కోన వెంకన్నబాబు, కనకాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామపెద్దలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**O.S.35/2018 E.P 57/2018**

**Between:**
దేవర నరసింహమూర్తి ...DHR/వాది
మరియు
చప్పా అప్పారావు వగైరా ...JDRs/ప్రతివాదులు
టు,
1టవ JDR : చప్పా అప్పారావు S/o. శ్రీరాములు, దేవవరం (గ్రామము) నక్కపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా
2వ JDR : చప్పా శ్రీనివాసరావు S/o. అప్పారావు, దేవవరం (గ్రామము) నక్కపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు అమలులో మీరు 1, 2 JDRs/Respondents అయినందున మీకు నోటీసు నిమిత్తము **తేది : 10-04-2019**కి వాయిదా అయి వున్నది. కావున సదరు దినమున అనగా తేది : **10-04-2019**న **ఉదయం గం॥ 10-30 ని॥** మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కానియెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషనును పరిహరించడ మగునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

రాజాన గోవిందరావు
అడ్వకేటు,
యలమంచిలి.
యలమంచిలి,
తేది : 18-03-2019
సెల్ నెం: 9848460118

**IN THE HON'BLE COURT OF THE VII ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.214/2018**
**Between :**
**Sri. Natra Mohana Rao ...Plaintiff**
**And**
**Sri. Seerapu Appalanarayana @ Naidu ...Defendant**

**SUMMONS**

**To, THE DEFENDANT :**
**Sri. Seerapu Appalanarayana @ Naidu**
**S/o. Late. Appa Rao, Hindu, aged about 53 years, R/at. D.No.36-91-26, Ravindra Nagar, Kancharapalem, Visakhapatnam-8**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of an amount of **Rs.6,88,000/-** together with subsequent interest and costs, other relief's and the suit stands posted to **15-04-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **15-04-2019 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**
**P.S.N. RAJU**
**Advocate**
**Visakhapatnam.**
**Cell :9848020777**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**E.P.31/2018 in O.S.142/2009**
**Between :**
**1.Ch. Pydamma**
**2.Ch. Shiva Rao ...D.Hr**
**And**
**Mugada Laxmi and 3 others ...J.Drs**

**NOTICE**

**To,**
**J.Dr No.2 :**
**M. Dhana Lakshmi, D/o. China Rao, Hindu, aged about 35 years, R/at. D.No. 54-2-9, Isukathota, Visakhapatnam**
**J.Dr No.4: M. Venu, D/o. China Rao, Hindu, aged about 32 years, R/at. D.No. 54-2-9, Isukathota, Visakhapatnam**

Please take notice the above E.P filed by the D.Hr Under Order XXI Rules 64 to 66 of C.P.C, and the Hon'ble Court was pleased to order notice to J.Drs No.2 & 4 Under Rule 64 of C.P.C through this publication. Hence, you are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed on **12-04-2019 at 10:30 A.M.** If you are fail to appear before the Hon'ble Court on that day, the matter will be heard in your absence and necessary orders will be passed.

**(By Order of the Hon'ble Court)**
**S.S. CHALAM, Advocate**
**D.No.38-19-115/6 104 Area,**
**Marripalem, Visakhapatnam**
**Cell: 9440615945**

## టీడీపీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



సబ్బవరం : మండల కేంద్రంలో మేజర్ పంచాయితీలో భాగమైన కొత్తరోడ్డు, జోడుగుళ్లు, పాతరోడ్డు ప్రాంతాల్లో బుధవారం రాత్రి పోతల కనకరాజు, పాలు ప్రెసిడెంట్ రెడ్డి దేముడుబాబు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు ఇంటింటా ప్రచారం సాగించారు. కరపత్రాలు పంచుతూ సైకిల్ గుర్తుకే ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థించారు.ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పోతల అప్పలనాయుడు, గండి రమణ, జాకీ, పోతల రమణ అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు చేరువగా...ఎన్నికలకు దూరంగా ముందుకు సాగుతున్న రాజేంద్రప్రసాద్



కాకినాడ: ప్రజా సేవే పరమావధిగా తాను ప్రజలకు చేరువై సేవ చేస్తాననీ, 2019 సార్వత్రిక ఎన్నికలకు దూరంగా ఉంటున్నానని ప్రముఖ సంఘ సేవకుడు మల్లాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో తాను ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వబోనని తెలిపారు.ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా తన సమీప బంధువులు,స్నేహితులు,కొందరు రాజకీయ నాయకులు తనను ఫోను ద్వారా అభిప్రాయం చెప్పమంటున్నారని తెలిపారు .దాంతో పత్రికా ముఖంగా వివరించేందుకు ఈ ప్రకటన జారీ చేసినట్లు మల్లాడి వెల్లడించారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ



మధురవాడ, మహా విశాఖ 4 వార్డ్ లో గురువారం పీఎంపాలెం పరిసర ప్రాంతాలలో మహిళానాయకులతో కలిసి టీడీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రమంలోని టీడీపీ నాయకులంతా ఒక్కటిగా కలిసి ఇంటి ఇంటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు తెలుగుదేశం భీమిలి శాసనసభ అభ్యర్ధి సబ్బంహరికి అలాగే పార్లమెంటు సభ్యుడు శ్రీ భరత్ కు సైకిలు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు ఇచ్చి ప్రచారం నిర్వహించారు, కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షలు గొల్లంగి ఆనందబాబు,అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను,పాతిన ప్రసాద్,శ్రీనివాసరాజు , గిరి, బలరాం, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డీఐకి ఎన్.ఎస్.డీ.సీ ద్వారా 5 స్టార్ రేటింగ్




విశాఖపట్నం: అరిలోవలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారిచే నడపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ కు కేంద్ర నైపుణ్యాభివ ృద్ధి శాఖ వారి నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారిచే దేశంలోనే అత్యుత్తమమైన 5 స్టార్ రేటింగ్ ప్రదానం చేయబడిందని సంస్థ కార్యదర్శి కట్టమూరు నగేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన సంస్థను సందర్శించి, అధ్యాపక బ ృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 విభిన్న కోర్సులలో ప్రయోగ శాలలు, తరగతి గదులు, మౌలిక సౌకర్యాలు వంటి 700 కు మించిన అంశాలలో మార్చి మొదటివారంలో జరిగిన అత్యంత సంక్లిష్టమైన ఇన్స్పెక్షన్ లో 92% పాయింట్లతో ఈ ఘనత సాధించినట్లు, ఇన్ని కోర్సులకు ఒకేసారి రేటింగ్ పొందడంలో సంస్థ దేశంలోనే ప్రధమ స్థానంలో వుందని అన్నారు. గుణాత్మక శిక్షణ నివ్వడంలో సంస్థ విభిన్న బోధనా పద్ధతులను అవలంభిస్తూ దాదాపు 80 శాతానికి మించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ గడచిన రెండేళ్ళలో 6000 మందిని తీర్చిదిద్దినట్లు ప్రిన్సిపాల్ సి.వి.నరసింహ దాసు అన్నారు. ఇందుకు తమ సహాయ సహకారాలు అందిస్తున్న అసోసియేట్ లందరికి క ృతజ్ఞతలు తెలియజేసి రాబోయే రోజుల్లో మరిన్ని కొత్తకోర్సులు, అనుబంధ కేంద్రాలు రానున్నట్లు వివరించారు. మహేష్, శ్రీనివాస్, 400 మంది సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరాచకపాలనకు చరమగీతం పాడండి:వైఎస్ .విజయమ్మ



**-విలువలకు..విశ్వసనీయతకు పట్టం కట్టండి**
**- జగన్‌బాబుకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి**
**అనుభవం మాటున రాష్ట్రాన్ని దోచేసారు**
**-కత్తిపూడి సభలో పోటెత్తిన అభిమానం**

ి కాకినాడ/శంఖవరం రాష్ట్రంలో ఐదేళ్ళగా తెలుగుదేశం పార్టీ అరాచక పాలన సాగిస్తుందని ఆ పాలనకు ఓటు అనే ఆయుధంతో చరమగీతం పాడాలని,విలువలకు, విశ్వసనీయ తకు ఓటువేసి జగన్‌ను గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ అన్నారు.తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో శంఖవరం జంక్షన్ వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయమ్మ ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుభవం గల వ్యక్తి పట్టం కడితే ప్రజలను నట్టేటిలో ముంచాడని,అవినీతి అక్రమాల దోపిడి పరిపాలన కొనసాగించిన వ్యక్తి చంద్రబాబు ఒక్కరేనని ఆమె విమర్శించారు.అసెంబ్లీ తాత్కాలిక నిర్మాణం పేరుతో నాణ్యత లేని భవనాలను నిర్మించి వర్షం వస్తే నీరంతా గదుల్లోనే ఉంటుందని దీనిని చూస్తే అవినీతి ఏ స్థాయిలో ఉందో అందరికి అర్థమతుందన్నారు.పోలవరం ప్రాజెక్టు పురోభివృద్ధి లేకపోయినా వేలాది రూపాయలు ఖర్చుచేసి పోలవరం సందర్శన పేరుతో సొమ్ములు కాజేసారని ఆమె విమర్శించారు.వైఎస్ పాలనలో పోలవరం 30శాతం పూర్తిచేస్తే చంద్రబాబు పాలనలో 20 శాతం కూడా పూర్తిచేయలేకపోయారని ఆమె యెద్దేవా చేసారు..వైఎస్ రాజశేఖరెడ్డి బ్రతికి ఉంటే ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి అయ్యేదన్నారు. రాష్ట్రంలో నీతికి-అవినీతికి, ధర్మానికి-అధర్మానికి ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.తన తండ్రిలాగే మాట ఇస్తే మాట తప్పడం,మడం తిప్పడం తెలియని వ్యక్తి జగన్ అన్నారు.రేపు రాబోవు ఎన్నికల్లో జగన్ అధికారంలోనికి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుని త్వరత గతిన పూర్తి చేస్తామన్నారు.తండ్రి ఆశయాలను అనుగునంగా నిత్యం ప్రజల మద్యలోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని, ప్రజా అవసరాలు తీర్చేందుకు జగన్ బాబు నవరత్నాల పధకం ప్రవేశ పెట్టాడన్నారు.పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు.జగన్ బాబు సంక్షేమ పధకాలు రూపకల్పన చేసి అధికారంలోని రాగానే అమలుచేస్తామని హమీలు ఇస్తుంటే చంద్రబాబు రెండు నెలల ముందే వృదాప్య పింఛలు రూ.2000చేసి,పసుపు,కుంకుమ పేరుతో డ్వాక్రా చెక్కులు అందజేయడం వెనుక ఎన్నికల దురుద్దేశ్యంతోనే చేసాడే తప్పా ప్రజలపై ప్రేమాభినంతో చేయలేదన్నారు.11తేదీన జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అలాగే ప్రత్తిపాడు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్ధి పర్వత శ్రీ పూర్ణచంద్రప్రపాద్‌ను,కాకినాడ ఎంపీ వంగా గీతను గెలిపించాలని ఆమె కోరారు.సుమారు ఆమె ప్రసంగం గంటసేపు అలుపెరగని ప్రసంగించారు.ఈ కార్య క్రమంలో ఎమ్ఎల్ఎ అభ్యర్థి పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్,ఎంపి అభ్యర్థి వంగా గీత,అన్నవరం దేవస్థానం పాలక వర్గ సభ్యుడు పర్వత రాజబాబు,పిల్ల నాగేశ్వరరావు, నరాల శ్రీనివాసరావుస్థానిక నాయకులు భారీ స్థాయిలో కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## శెట్టిబత్తుల రాజబాబు సతీమణి వరలక్ష్మీ ఇంటింటి ప్రసారం



అమలాపురం: జనసేన పార్టీ అసంబ్లి అభ్యర్థి శెట్టిబత్తుల రాజబాబు సతీమణి వరలక్ష్మీ గురువారం ఉర్రింక హనుమాన్ బుజ్జి ఆద్వర్యంలో రూరల్ మండలం ఇందుపల్లి, గరువు, బొంతువారిపేట, మావుళ్ళమ్మవీధి, జల్లివారిపేట,జాంబావాని పేట, ఇందుపల్లి సెంటర్,సాకుర్రు గున్నేపల్లి తదితర ప్రాంతాల్లో విస్తుతంగా పర్యటించారు.గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఈనెల11న జరిగే సర్వత్ర ఎన్నికల్లో జనసేన పార్టి గుర్తు "గాజుగ్లాసు"పై తమఅమూల్యమైన ఓటు వేసి జనసేన అసంబ్లి అభ్యర్థి తన భర్త శెట్టిబత్తుల రాజబాబును,పార్లమెంట్ అభ్యర్థి డి.ఎమ్.కె శేఖర్‌ను అత్యధిక మెజారిటితో గెలిపించి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ముత్యాల మణిమ్మ,రొక్కాల మహిపతి,ఆకెళ్ళ నారాయణమూర్తి,ఉర్రింక హనుమాన్ బుజ్జి, మోటుపల్లి సత్యనారాయణ,చెక్కా బుజ్జి, అడపా శివరావు,బుజ్జి,ఉప్పు గోవింద్,పోట్టుపాతు వెంకటకృష్ణ రావు,యాళ్ళ ఆదయ్య,వక్కపట్ల సత్యనారాయణ,నాగిరెడ్డి దొరబాబు,బిళ్ళ భీమన్న, దాసరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనురాధ విస్తృత ప్రచారం... ఊరూరా జననీరాజనం

అమలాపురం: అమలాపురం వైఎస్‌ఆర్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి చింతా అనురాధ విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రతీ ఊరులోను ఆమెకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఎన్నికల సమయం మరో కొద్దిరోజులు ఉండటంతో ఆమె రాత్రిపగలు ప్రజలతో మమేకమౌతుంన్నారు. అనురాధ మహిళలను, యువకులను, పెద్దలకును అన్ని వర్గాల వారిని చిరునవ్వుతో పలకరిస్తూ రాజోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే పార్లమెంట్‌లోని అసెంబ్లీ స్థానాలను ఆమె పూర్తిగా పర్యటించారు. జగన్‌ను ముఖ్యమంత్రిని చేస్తే బడుగు, బలహీన వర్గాల వారికి నవరత్నాలు కార్యక్రమం ద్వారా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పే మాయ మాటలను నమ్మవదని ఆమె అన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసారాలకు అనుగుణంగా నడుచుకుంటానని ఆమె అన్నారు. ఆమె వెంట వైసీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ధర్మశ్రీ భరోసా

చోడవరం: స్థానికమండలం చోడవరంలోని వై ఎస్ ఆర్ సి పీ ఎం ఎల్ ఎ అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఎలెక్షన్ ప్రచారంలో భాగంగా ముద్దుర్తి మరియు ఎమ్ కొత్తపల్లి గ్రామం వెంకన్నపాలెం సేమున పల్లి రాయపురాజుపేట నర్సాపురం భోగాపురం గోవాడ అంభెరుపురం గజపతినగరం జుత్తాడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొనడంతో చేనేత కార్మికులు ప్రభుత్వం నుంచి సరైన ఉపాధిలేక లేక నానావస్థలు పడుతున్నామని చెప్పడంతో ధర్మశ్రీ మీకేం భయంలేదు మీ అమూల్యమైనవోటుముద్రను ఫ్యాను గుర్తుపైవేసి జగనన్నను గెలిపిస్తే వై ఎస్ ఆర్ ఆసరా ద్వారా పొదుపున్ పొదుపుసంఘాల న్నవడ్డీరుణాలతోపాటుపాలుగా నేరుగా మీచేతుకే ఇస్తామంటూ సున్నవద్ది రుణాలతోపాటు ఆ వడిడబ్బు ప్రభుత్వమే బ్యాంకులకు కడుతుంది నలభయి నుంచి అరవై సంవంత్సరాలులోపు వున్న ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అక్కలకు దశలవారీగా డబ్బయి ఐదువేలు ఆయా కర్పూరేషన్ ద్వారా ఉచితంగా ఇస్తాం మరియు కర్పూరేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ అందరికిమేలు జరిగేవిధంగా పారదర్శక ప్రమాణాలను తీసుకువస్తాం అంటూ వారికీ ధర్మశ్రీ భరోసా ఇచ్చారు

## బీసీ అభ్యుల గెలుపుకై క ృషి....శంకరరావు



తుని: తూ.గో.జిల్లా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ఆధ్వర్యంలో బిసి రాజ్యాధికార యాత్రలో భాగంగా గురువారం తుని లో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 11 న జరిగే అసెంబ్లీ మరియు పార్లమెంటు స్థానాల్లో పోటీల్లో ఉన్న బిసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.తుని నియోజకవర్గం బిసి నియోజకవర్గం అని కావున ఇక్కడ పోటీలో ఉన్న యనమల. క ృష్ణుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులు కరెళ్ళ. గణపతిరావు,తుని బిసి ఐక్య వేదిక అధ్యక్షులు పక్కుర్తి.గోవిందరావు, నెల్లిపూడి.రాజబాబు,అహ్మద్,పోకల.సత్యనారాయ ంణ,కూర్మా శ్రీను మరియు తుని నియోజకవర్గ బిసి నాయకులు పాల్గొన్నారు.

## పవన్ ప్రభుత్వం వస్తే ప్రజలకు మేలు

**జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పితాని బాలకృష్ణ**

అమలాపురం: ఏపీ ప్రజలు చంద్రబాబు, జగన్‌ను వలలో పడవద్దు, కొత్త నాయకత్వంలో ప్రభుత్వం వస్తే ప్రజలకు ప్రయోజనం ఉంటుందని ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ముమ్మిడివరం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పితాని బాలకృష్ణ అన్నారు. టీడీపీ, ప్రతిపక్షం పార్టీలు కుట్రపూర్తి రాజకీయాలపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమౌతుందని ఆయన అన్నారు. ముమ్మిడివరం మండల పరిధిలో కాట్రేనికోన తదితర ప్రాంతాలలో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెడుతూ ఏప్రిల్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ గుర్తైన గ్లాసుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

జనసేన అధినేత పవన్ కళ్యాన్ తన సినీ జీవితం సైతం త్యాగం చేశారని, రాష్ట్రంలో సరికొత్త పాలనకు ఆయన తెరలేపారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని ప్రజలు తనను గెలిపించాలని కోరారు.

## వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు మృతి

యు :కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో ఉప్పాడ నుండి పిఠాపురం వెళ్ళు రహదారి లో రవీంద్ర పురం గ్రామ సమీపంలో ఆటో ఢీకొని సైకిల్ చోదకుడు మ ృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాకతిప్ప గ్రామానికి కేశనకుర్తి తాతారావు (55) కిరాణా సరుకులు కొనడానికి ఉప్పాడ వచ్చి తిరిగి ఇంటికి చేరుకునే సమయంలో పిల్లి అనంతలక్ష్మి కాలనీ వద్ద ఆటో ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మ ృతిచెందాడు పోలీసులు ఆటో డ్రైవర్ ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు . మరొక సంఘటన లో పదోతరగతి పరీక్షలు ముగియడంతో ఫేర్వెల్పార్టీ జరుపుకోవడానికి కొండెవరం హై స్కూల్ కు విద్యార్థులు విచ్చేశారు పార్టీ ముగియడంతో ఇంటికి చేరుకునే సమయంలో కూల్ డ్రింక్ తో వెళుతున్న ఆటో బైకు వెళు తున్న పులుపు కూర శేఖర్ (16) అక్కడికక్కడే మ ృతి చెందగా బోడపాటి అనుష ( 16) తీవ్ర గాయాలు పాలవడంతో మెరుగైన చికిత్స కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మ ృతి చెందారు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రమణక్కపేట గ్రామానికి చెందిన శేఖర్ అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ పదో తరగతి చదువుతున్నాడు , శిరీష కొండవరం గ్రామ శివారు జోగి రాజంపేట నివాస ఉంటున్నట్లుగా పోలీసులు తెలిపారు . శేఖర్ తన స్నేహితుడి ద్విచక్ర వాహనం తీసుకుని శిరీషను ఇంటికి తీసుకు వెళ్లే సమయంలో కొండవరం మూలమలుపు వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు గా పోలీసులు తెలిపారు . శేఖర్ అక్కడికక్కడే మ ృతి చెందగా అనూష ఆంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించే సమయంలో మ ృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . ఎస్సై క ృష్ణమాచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు .

### సుందరపుకు మద్దతుగా మహిళలు ప్రచారం

యలమంచిలి, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్‌కు మద్దతుగా యలమంచిలి పట్టణంలో పలు వార్డులలో మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరంతా గ్లాస్ గుర్తుపై ఓటు వేసి సుందరపు విజయ్ కుమార్‌ను ఎమ్మెల్యేగా అత్యదిక మెజరిటితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధిస్తూ ప్రచారాని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యిక ప్రజలకు చేసే సంక్షేమ పదకాలతో కూడిన కరపత్రాని వివరింస్తు మహిళలు ప్రచారాని కొనగాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి లవుడు లోవరాజు సారధ్యంలో మహిళలు కుమారి, లక్ష్మి, మహాలక్ష్మి, సుందరపు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం నూతన ఈఓగా ఎం.వి.సురేష్ బాబు బాధ్యతలు స్వీకరణ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా బుధవారం ఎం.వి సురేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈయన దేవస్థానం ఈవోగా భాద్యతలు స్వీకరించే ముందు ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఈఓ కార్యాలయంలో దేవస్థాన అధికారుల సమక్షంలో ఇప్పటివరకు కార్యనిర్వహణాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన ప్రాంతీయ సంయుక్త కమీషనర్ వేంద్ర. త్రినాథరావు నుండి నూతన ఈఓగా సురేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం దేవస్థానం సహాయ కమీషనర్ ఈరంకి జగన్నాధరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధి కారులు, సూపరింటెండెంట్లు, పర్యవేక్షణాధికారులు, సాంకేతిక విభాగ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి దేవస్థానంలో జరుగు వైదిక కార్యక్రమముల వివరములు మరియు ప్రస్తుతం దేవస్థానం లో జరుగుతున్న అభివ ృద్ధి పనుల వివరములు సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు.భాద్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేవస్థానంకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన శక్తి వంచన లేకుండా క ృషి చేస్తానని తెలిపారు.

## వైయస్సార్‌సిపికి మద్దతు తెలిపిన చర్చ్ పాస్టర్‌లు

యు: కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో ఉప్పాడ , అమీనాబాద్ గ్రామాలకు చెందిన చర్చి పాస్టర్లు దూడ భాస్కర్ రావు , గరికిన జ్యోతిబాబు , నాగేశ్వరరావులు మాజీ ఎంపీటీసీ ఉమ్మడి జాను , బడే హలేలూయ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ వైసీపీ పార్టీ అభ్యర్థి పెండెం దొరబాబు సమక్షంలో సుమారు 400 మంది పాస్టర్లతో పాటు సంఘ విశ్వాసులు వైసీపీలోకి చేరినారు.

ఈ సందర్భంగా పెండెం దొరబాబు మాట్లాడుతూ ఈ మండలంలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ వై యస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు . తెలుగుదేశం పార్టీ హయాంలో కొన్ని వర్గాల వారిని స్థానిక నాయకులు వివక్షకు గురి చేశారని ఈ కారణాల వల్ల వారందరూ వైసీపీ పార్టీ లోకి చేరుతున్నారని ఆయన తెలిపారు . రుణాలు విషయంలోనూ తెలుగుదేశం అందేశ పార్టీకి నచ్చిన వారికి రుణాలు మంజూరు చేసి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందకుండా వర్మ అడ్డుపడ్డాడని అదే జగన్ ముఖ్యమంత్రి అయితే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి నాయకులు మాదిరెడ్డి దొరబాబు , మత్స్యకార నాయకులు కారే శ్రీనివాస్ , బంధన సురేష్ , షాలోమ్ ప్రేయర్ చర్చ్ , జీవ జల పరిచర్య చర్చ్ విశ్వాసులు సంఘం చర్చ్ లా సంఘ విశ్వాసులు మరియు మండల వైసిపి నాయకులు ఆనాల సుదర్శన్ , మెరుగు జగదీష్ , బడే విజయ్ కుమార్ , ఇతరులు పాల్గొన్నారు .

## టీడీపీ గెలుపుకై ఇంటింటి ప్రచారం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో గురువారం టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి వరుపుల. రాజా గారిని గెలిపించాలని మాజీ శాసన సభ్యులు కీ శే.పర్వత చిట్టిబాబు కుమార్తె దుర్గాదేవి టీడీపీ ప్రచారం కార్యక్రమంలో భాగంగా అన్నవరం గ్రామ శివారున గల కొత్తపేట మరియు వెలంపేట తదితర వీధులలో ప్రయాణించి రేపు జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థి వరుపుల.రాజా ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అదేవిధంగా తన తండ్రి ఆసయాలు నెరవేర్చాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో రాజాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, రాజాల.చిట్టిబాబు,బొమ్మి డి సత్తిబాబు,సరమర్ల. మధుబాబు, మడ్డు. వీరబాబు, పలివెల.సతీష్,మెరపల. నరసయ్య, బండారు.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## భర్తల గెలుపు కొసం సతీమణులు అలుపెరగని ప్రచారం

యలమంచిలి, తమ భర్తల గెలుపులు మాకు శ్రీరామ రక్ష అని బావించి ఎండ సైతం లెక్కచేయకుండా అనకాపల్లి ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి వరలక్ష్మి, ఎమ్మెల్యే పంచకర్ల సతీమణి మహాలక్ష్మిలు గత వారం రోజుల నుండి అలుపు ఎరగలి ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇందిలో బాగంగా గురువారం యలమంచలి పట్టణం దిమిలి రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి మా భర్తలను అధిక మేజరిటితో గెలిపించి పార్లమెంట్‌కు ఒక్కరిని, అసెంబ్లీకి ఒక్కరి పంపించే బాద్యత మీ అందరిపై ఉందని మీ భాద్యతగా సైకిల్ గుర్తుపై ఓటు వేయలని కోరారు. మీ వెంటే మేంటూ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి రాజన నారాయణమ్మ, జిల్లా బీసి సంఘం కార్యదర్శి మల్ల కొండబాబు, ఆడారి పూరిజగన్నాధ్, మల్ల రాజు, కరి జానకిరామ్, వెగి త్రినాధ్, ఎల్లపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శారదా పీఠంలో 6న ఉగాది ఆస్థానం

### శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి



పెందుర్తి: జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి సమక్షంలో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శిలాదేవాలయ మండపంలో ఉగాది ఆస్థానం 6వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ రాజశ్యామల అమ్మవారు ప్రత్యేక అలంకరణ (స్వర్ణ కవచం)తో దర్శనం ఇవ్వనున్నారు. కావున భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని తరించగలరు. పూజ్య శ్రీ స్వామివారు ముందుగా శ్రీ విజయగణపతికి అర్చన చేసి అమ్మవారికి మరియు శ్రీ వికారి నామ సంవత్సర పంచాగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శ్రీ వికారి నామ సంవత్సరం పర్వదినం సందర్భంగా శ్రీ పంతుల రామలింగ శర్మ పంచాంగ శ్రవణం చేయనున్నారు. ఈ ఉగాది నుండి సంవత్సరాంతం వరకూ గ్రహ సంచారం, ఖగోళ, భూగోళాలలో జరిగే మార్పులు మరియు వర్షపాతం, ఉపద్రవాలను, నక్షత్ర, రాశి ఫలాలను వివరించనున్నారు. అనంతరం భక్తులకు నూతన పంచాంగాలను, తీర్థప్రసాదాలను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని పూజ్యస్వామీ వారి ఆశీస్సులు మరియు శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల ఆశీస్సులు గైకొనగలరని శ్రీచరణులు అభిభాషించారు.

## ఉగాది సందర్భంగా 30 రోజుల మహాయాగం



గాజువాక:గాజువాక కణితి రోడ్డు ప్రశాంతినగర్ లోని శ్రీ మహాగణపతివల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర నాగ మల్లేశ్వర సహిత ప్రసన్న దుర్గాదేవి ఆలయంలో నెల రోజుల పాటు మహాయాగ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు దిగుమర్తి మ ృత్యుంజయ శర్మ తెలిపారు.ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రసన్న దుర్గాదేవి ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా యాగ నిర్వాహకులు,ఆలయ అర్చకులు మ ృత్యుంజయ శర్మ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ప్రజల సంపూర్ణ ఆరోగ్యసిద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 6వతేదీన ఉగాది పర్వదినం సందర్భంగా ప్రారంబించే యాగం మే 4 తేదీవరకు వరకు కొనసాగుతుందని తెలిపారు.సమాజహితార్థం చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.కార్యక్రమంలో భాగంగా యాగం వివరాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ట్రస్ట్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా: వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం: గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు శ్రమిస్తానని వెల్లడించారు. వారి సంక్షేమం కోసం అసెంబ్లీలో కూడా మాట్లాడాతానని.. భరోసా ఇచ్చారు. ప్రసాద్ గార్డెన్స్ లో గీత కార్మికులతో ఆత్మీయ సభ నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. దక్షిణం లోని నిరుపేదలకు సొంత గూడు అందించేందుకు.. ముదపాక, ఎస్సార్ నగర్లో 15 వేల ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే అధిక శాతం మందికి ఇళ్లు అందించడం జరిగిందన్నారు. గీత కార్మికులకు కూడా డబుల్ బెడ్ రూమ్, సింగల్ బెడ్ రూమ్ గ ృహాలు అందజేస్తామని వెల్లడించారు. ఎన్నికలయ్యాక వారికి గ ృహాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ నిరుపేద కుటుంబం చంద్రన్న భీమా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కష్టకాలంలో నిరుపేద కుటుంబాలకు



ఇది ఎంతగానో సాయపడుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో.. బుచ్చా రామిరెడ్డి, పిల్లి వరలక్ష్మి, చిన్న రెహమాన్, జెర్రిపోతుల ప్రసాదు, గుంపిన అప్పలరాజు, కొల్లి సింహాచలం, బుచ్చా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 'గంటా' మోగకుండా చేయాలి: పవన్

విశాఖపట్నం: "నేనే బావుండాలి.. మిగతా వాళ్లంతా నాపై ఆధారపడాలి" అనే ధోరణి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిదని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. తనకు తెదేపాతో గానీ, వైకాపాతో గానీ వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం లేదని స్పష్టం చేశారు. తనను సినీ నటుడని ఎద్దేవా చేసే జగన్.. సినీనటులను ఎందుకు తన పార్టీలో చేర్పించుకుంటున్నారని ప్రశ్నించారు. విశాఖ నగరంలోని అక్కయ్యపాలెంలో పవన్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

జగన్‌కు దళితులపై ప్రేమ లేదని పవన్ విమర్శించారు. పులివెందులలో వైకాపా నాయకుల ఇంటి ముందు నుంచి దళితులు వెళ్లాలంటే చెప్పులు చేత్తో పట్టుకొని వెళ్లే పరిస్థితి ఉందన్నారు. రెండేళ్లపాటు జైల్లో ఉన్న జగన్ అవినీతి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక తెదేపా అభ్యర్థి గంటా శ్రీనివాసరావును ఓడించి గంట మోగకుండా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి నుంచి ఓ మంచి విషయం నేర్చుకున్నానని, ఎలాంటి మేనిఫెస్టో ప్రకటించకుండా చక్కని పాలన అందించే పార్టీ బీఎస్పీ అని అన్నారు. విశాఖలో సమాజసేవకుల భూములు కబ్జాకు గురయ్యాయని, అధికారంలోకి వచ్చాక వారి భూములు కబ్జా చేసిన అక్రమార్కులను జైల్లో పెట్టించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.



"నేను ప్రజలను విలువైన మనుషులుగా చూస్తా. అంతేగానీ ఓటు కోణంలో చూడను. తెదేపా, వైకాపాల్లో వారసత్వ అధికారం ఉంది. వారసత్వంగానే ఆ పార్టీ నేతలు ఇంత వారయ్యారు. కానీ జనసేన ఏ వారసత్వమూ లేకుండా జనంలోంచి పుట్టుకొచ్చింది. తొలుత నేను మోదీకి మద్దతు పలికిన మాట వాస్తవమే. పాలనలో మార్పు చూపిస్తారని ఆయన్ను నమ్మితే, చివరికి మోదీ కూడా అందరి లాంటి రాజకీయ నాయకుడయ్యారు. ఈ మధ్య ఓ జాతీయ మీడియా సంస్థ ఎన్నాళ్లు పార్టీ నడుపుతారు? అని అడిగింది. నా జనసైనికుల్లో నలుగురు నా శవాన్ని మోసే వరకూ పార్టీ నడుపుతానని చెప్పా" అని పవన్ అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీ అభ్యర్థి వి.వి. లక్ష్మీనారాయణ(జెడి), ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి పసుపులేటి ఉషాకిరణ్, జనసేన ఉత్తర పర్యవేక్షకుడు డా. బొగ్గు శ్రీను, డా. బొడ్డేపల్లి రఘు, మురళీ ఎన్‌ఆర్‌ఐ మరియు జనసేన అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు గజమాలతో సత్కరిస్తున్న ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకుడు డాక్టర్ బొగ్గు శ్రీను, మురళీ (ఎన్‌ఆర్‌ఐ) మరియు బొగ్గు శ్రీను మిత్ర మండలి సభ్యులు**

# మళ్ల గెలుపు పశ్చిమకు మలుపు

ములగాడ: పశ్చిమ అభివ ృద్ధి జరగాలంటే గతంలో చేసిన అభివ ృద్ధి పనులను ద ృష్టిలో పెట్టుకొని మళ్లీ మళ్ళ విజయప్రసాద్ తోనే అభివ ృద్ధి సాధ్యమని వైఎస్‌ఆర్సిపి నాయకులు అన్నారు జీవీఎంసీ 47 వ వార్డు కోరమండల్ గ్రౌండ్ లో మరియు పురవీధుల్లో విస్త ృత ప్రచారాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్‌ఆర్సిపి నగర అధ్యక్షులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని దీన్ని ప్రజలు అందరూ ద ృష్టిలో పెట్టుకోవాలని ఇప్పటివరకు అవినీతి పాలనతోనే నడుస్తూ రాష్ట్రాన్ని దోచుకున్నారు ఇప్పటికైనా న్యాయ పరిపాలన కావాలంటే రానున్న ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డిజగన్ మోహన్ రెడ్డి రావాలి పశ్చిమలో నా గెలుపు మీ అందరికీ ఒక మలుపుగా గుర్తుండే విధంగా అభివ ృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తానని నా మీద నమ్మకం ఉంటే రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గుర్తులు ఫ్యాన్ గుర్తుకే వేసి పార్టీని విజయంలోకి తీసుకొని రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంలో మొదటిది పార్టీ తెలుగుదేశం పార్టీ

### టిడిపి నగర అధ్యక్షులు ఎస్ .ఎ రహిమాన్

కంచరపాలెం: దేశంలో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వాటిని అమలు చేసిన మొదటిది పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి నగర అధ్యక్షులు టిడిపి విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ ఎస్ .ఎ రహిమాన్ అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు మాధవధార టిడిపి కార్యాలయంలో గురువారం ఉదయం కార్యకర్తలతో సమీక్షించిన ఆయన అనంతరం మాధవధార , వంశీ నగర్ , శీతన్న గార్డెన్స్ ,కళింగ నగర్ తదితర ప్రాంతల్లో టిడిపి అదికార ప్రతినిథి సనపల పాండురంగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ లో పాల్గొని టిడిపి విశాఖ ఎంపి అభ్యర్థి భరత్ , ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ ను గెలిపించాలని కోరుతూ స్థానిక ప్రజలకు కరపత్రాల పంపిణీ చేశారు .ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ తెలుగు రాష్ట్రల విభజన తర్వత ఆంధ్ర రాష్ట్రాన్ని అబివ ృద్ధి పథంలో నడిపించిన సత్త ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడేనన్నారు ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రం అబివ ృద్ధి పథంలో ఉందని ఇంటువంటి సమయంలో అనుభవమున్న వ్యక్తి కే మనం ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు . ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తు పై ఓటు వేసి రాష్ట్రాభివ ృద్ధికి సహకారం అందించాలని ఈసందర్బంగా అయన కోరారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అభిమాని మాధవధార



జీవీఎంసీ పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సనపల బంగార్రాజు , తెలుగు యువత కార్యదర్శి మూలరాము , తెలుగు మహిళలు పైడి పుణ్యవతి , విజయలక్ష్మి , రామలక్ష్మీ , జి.వెంకట లక్ష్మి , కే అంజలి , టిడిపి జిల్లా నాయకురాలు కంచరణ గాయత్రి తదితరులు పాల్గున్నారు .

# కార్మిక వర్గానికి సిఐటియు పిలుపు

విశాఖపట్నం: జీవీఎంసీ జోన్- 5.గాజువాక 53,55,58,వార్డులలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల వార్డు జనరల్ బాడీ సమావేశంలు అవార్డు మాస్టర్ ఆఫీసు దగ్గర్లో జరిగింది. ఈ సమావేశాల్లో జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( సి ఐ టి యు) ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఏపీ. రాష్ట్ర మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు. గొల్లపల్లి సుబ్బారావు. హాజరై మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 18 వేల రూపాయల కోసం ,పర్మనెంట్ కోసం, గాజువాక మున్సిపాలిటీ గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, గతంలో టిడిపి కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యతిరేకంగా మున్సిపల్ కార్మికుల కోసం .ఎన్నో పోరాటాలు చేసిన ఫలితముగా ఈరోజు పన్నెండు వేల రూపాయలకు జీతాలు వస్తున్నాయి.

సిఐటియు గా గోదావరి పుష్కరాలు స్థానాల సమయంలో చేసిన సమ్మె .అలాగే దసరా టైం లో చేసిన సమ్మే. సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం 151 జిఓ ప్రకారం గా 12 వేల రూపాయలు వచ్చాయి.అలాగే 142 జీవో ప్రకారం గా 16 వేల 300 రూపాయలు లు ఇస్తానని ఇచ్చిన హామీలు నెరవేరని ప్రభుత్వ కోసం ఎదురు చూస్తూ పోరాటాలు చేస్తున్న. సిఐటియు ఈనెల 11-4-2019 తేదీన జరగబోయే ఎన్నికల్లో సి పి ఐ (ఎం )సి పి ఐ. బి ఎస్ పి. జనసేన. కుటములతో బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సి ఐ టి యు గా కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఎంపీగా వి.విలక్ష్మీనారాయణ



గెలిపించుకుంటే మున్సిపల్ కార్మికులకు.సీ ఐ టి యు చేస్తున్నపోరాటంలకు రాజ కీయంగా చట్ట సభలోశాసనాలు చేయుటకు అవకాశం ఉంటుంది అని అన్నారు.

ఈనెల జరగబోయే ఎలక్షన్ లో ఎమ్మెల్యే ఎంపీ ల గాజు గ్లాసు గుర్తుఅని అన్నారు.

ఎమ్మెల్యేగా వరుస సంఖ్యలో 9వ నంబర్ గాను. ఎంపీ వరుస సంఖ్యలో లో 7 వ నంబర్ గాను.

గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని మన భవిష్యత్తుకి మనమే శ్రీకారం చుట్టాలని రాబోయే ఐదు సంవత్సరాలకు మన సమస్యల పరిష్కారం కోసం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రమణ. గోల గాని అప్పారావు. విశ్వ నాదం. గాజువాక జోను సి పి ఐ( ఎం )కార్యదర్శి ఎం. రాంబాబు. కిరీటం. పాల్గొన్నారు.

# భీమిలిలో వైసీపీలో చేరిక

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గం 28,వ వార్ లలో భీమిలి వైస్సార్సీపీ అభ్యర్థి శ్రీ ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) తరపున ఆయన చెల్లెల్లు విజయలక్ష్మి , ఇంటింటా ప్రచారం లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వైస్సార్సీపీకీ వోట్ వేసి అఖండ మెజారిటీ తో అవంతి శ్రీనివాసరావు ను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఆమె వెంట పార్టీ నాయకులు జగ్గుపల్లి ప్రసాద్,కొండు రవణ, కమ్మినేశ్వర రావు, పిల్ల త్రినాధ్, పెంట రాజు, రవణ, దుర్గమ్మ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు భీమిలీ జోన్, భాలాజీ నగర్ లో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి.ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో భాగంగా వై.యస్. అర్.సి.పి భీమిలి నియోజకవర్గ అభ్యర్థి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు చెల్లెల్లు మాట్లాడుతూ జననేత జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలు కు వివరించి,జగనన్న ముఖ్యమంత్రి ఐతేనే అన్ని వర్గాలు ప్రజలుకు మేలు జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా అవంతి.శ్రీనివాసరావు అన్నలాంటి మంచి వ్యక్తిని ఎం ఎల్ ఏ గా గెలిపించుకుంటేనే భీమిలి నియోజకవర్గం అభివ ృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కరుణాకర్ రెడ్డి,పట్టణ



ప్రధాన కార్యదర్శి జీరు.వెంకట్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు బింగి.హరి కిరణ్ రెడ్డి, ఎస్ సి అధ్యక్షులు పందిరి విజయ కుమార్, వార్డ్ అధ్యక్షులు వెంపాడ రమణ, చిప్పాడ వెంకటేష్, తమ్మిన.కూర్మరావు, సూర్యనారాయణ, తమ్మిన.ఈశ్వరరావు,పిల్లా.త్రినాధ్,ప్రమీల,పద్మ,రావియమ్మ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు వైస్సార్సీపీ పార్టీలో పద్మనాభం మండలం, చిన్నాపురం గ్రామం నుండి మరియు బాందేవుపురం గ్రామం నుండి సుమారు 1000 మంది వై కా పా పార్టీలో చేరారు.

## అంబేద్కర్ ప్రవేశపెట్టిన ఆశయాలో నడుద్దాం: ఇండియా ప్రజాబంధు పార్టీ

ములగాడ : దళితులపై జరుగుతున్న దాడులను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఇండియా ప్రజాబంధు పార్టీ నాయకులు అద్దంకి రంజిత్ అన్నారు. జీవీఎంసీ 48వ వార్డ్ అంబేద్కర్ కాలనీ లో జరిగిన ఇండియా ప్రజాబంధు పార్టీ విలేకర్ల సమావేశంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్నేటి రాము ఆధ్వర్యంలో అద్దంకి రంజిత్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం అద్దంకి రంజిత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆయన ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకురావాలని రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించాలంటే తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీచేస్తున రాము మాట్లాడుతూ స్థానికులకు విద్య వైద్య ఉద్యోగం వ్యాపారం వంటి విషయాల్లో ప్రాధాన్యత



ఇస్తా మని నియోజకవర్గ అభివ ృద్ధికి శతవిధాల ప్రయత్నిస్తామని రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును బోరా గుర్తుకే వేసి పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు ఈ సమావేశంలో ఇండియా ప్రజా బంధు నాయకులు రాష్ట్ర వర్కింగ్ కమిటీ ఇంచార్జ్ ఈశ్వరావు సల్మేన్ జాన్ తదితరులు పాలుగున్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి సైనికుడిగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న మజ్జి మాలి నాయుడు

ములగాడ: తెలుగుదేశం పార్టీ మళ్లీ విజయం లోకి రావాలని పార్టీకి ఒక సైనికుడిలా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల్లోకి పార్టీ ని తీసుకువెళ్లి పార్టీ విజయానికి పాటుపడుతున్న మజ్జి మాలి నాయుడు జీవీఎంసీ 49వ పరిధిలోగల క్రాంతి నగర్ అల్లూరి సీతారామరాజు కొనలి త్రినాధ పురం కొండవాలు ప్రాంతాల్లో 49 వ వార్డు ఉపాధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ప్రచార కార్యక్రమాన్ని గురువారం ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అన్ని ప్రాంతాలకు వెళ్లి



తెలుగుదేశం పార్టీ చేసిన అభివ ృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గుర్తులు సైకిల్ పై వేసి పార్టీని విజయ లోకి తీసుకొని రావాలని ఇదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు గెలిపించాలని ఇంకా ఎన్నో అభివ ృద్ధి పనులు జరగాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ధనబలం (గంటా)





# జనబలం (కె.కె.రాజు)



- అక్రమాలే గంటా కొంప ముంచనున్నాయి?
- కె.కె.రాజు ముందు మూగబోతోన్న 'గంటా'
- వినూత్న ప్రచారంతో వైసీపీ ముందంజ
- గంటాకు అక్కరకురాని స్థానిక తెలుగు తమ్ముళ్లు
- విజయంపై ధీమాతో వైసీపీ దూకుడు



విశాఖపట్నం: అక్రమార్జనలో రూ.వందలు వేల కోట్లు వెనకేసుకున్నారు. కనిపించిన భూమినంతా కబ్జా చేసేశారు. భార్యాబిడ్డల్నికూడా ధనార్జనలో రాటుదేల్చారు. ఒకరు మెడికల్ సీట్లు పేరిట దందా చేస్తే.. మరొకరు విద్యాశాఖ పేరు చెప్పి పీల్చిపిప్పిచేసేశారు. ఈ ఐదేళ్లలో అందినకాడికి దోచుకున్నారు.

ఆ దోచిన సొమ్ములోంచి కొంత మొత్తం ఓట్లు కొనుగోలుకు వెచ్చిస్తున్నారంతే..! లేకపోతే ఓటుకు ఐదేసి వేల రూపాయలిచ్చి కొంటామని వారి అనుచరులు ఎలా చెప్పగలుగుతున్నారు...! ఇదీ ఒకసారి పోటీ చేసిన చోట రెండోసారి పోటీ చేసేందుకు సాహసించలేని టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు తీరుపై విశాఖ ఉత్తర నియోజకవర్గ విజ్ఞుల అభిప్రాయం. మందినేసుకుని వాహనాలపై ఊరేగడం మినహా.. తానేం చేశాడో.. గెలిస్తే ఏం చేయగలడో కూడా చెప్పలేని స్థితిలో గంటా ఉన్నారని ఎద్దేవా చేస్తున్నారు. నామినేషన్‌కు ముందే మరోసారి తమ నియోజకవర్గంతో పనిలేదనుకునే వ్యక్తికి ఓటేసి ఎలా గెలిపిస్తామని ఓటుకోసం అడిగేందుకు వచ్చే ఆ పార్టీ కార్యకర్తలకు ప్రజలు తేల్చిచెపుతున్నారు. దీంతో తమ పార్టీ కరపత్రాలను పంచి తలవంచుకుంటూ వెళ్లిపోతున్నారు తెలుగు తమ్ముళ్లు.

**పాపాలు వదిలించుకునేదెలా?**

అయ్యవారేం చేస్తున్నారంటే.. చేసిన తప్పుల్ని దిద్దుకుంటున్నారని వెనకటికో సామెత. అయితే గంటా శ్రీనివాసరావు పరిస్థితి దాన్ని కూడా దాటిపోయింది. చోడవరం, అనకాపల్లి, భీమిలి.. ఇలా బరిలో నిలిచి గెలిచిన ప్రతి చోటా.. ఆయన మరోసారి బరిలో నిలవలేని స్థాయిలో తప్పులు చేసుకుంటూ వచ్చారన్నది లోకవిధితమే. భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసినపుడు చిట్టివలస జ్యూట్ మిల్‌ను అభివృద్ధి చేస్తానని హామీలు గుప్పించారు. చివరికి దాన్ని లాకవుట్ స్థాయికి చేర్చడంలో ఆయనది కూడా ఓ చేయి ఉందన్న ఆరోపణలున్నాయి. సింహాచలం దేవస్థానాన్ని కనీవినీ ఎరుగని స్థాయిలో అభివృద్ధి చేస్తామని గొప్పలు పోయారు. అదీ మరుగునపడిపోయింది. ఉన్న భూముల్ని కూడా దోచుకోవడంలో పెట్టిన ధ్యాస.. అభివృద్ధిపై చూపలేదని ఆరోపణలున్నాయి. భూ కబ్జాలపై ఏకంగా ఓ వ్యక్తి కేంద్రంగా సిట్ ఏర్పడిందంటేనే గంటా దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. తమపార్టీకి చెందిన మరో మంత్రి అయ్యన్నపాత్రుడే గంటా అక్రమాలను రోడ్డుకీడ్చినా.. ఆయనలో మాత్రం చలనం లేదు. వియ్యంకుడు నారాయణ, సీఎం చంద్రబాబు అండతోనే ఆయన రెచ్చిపోతున్నారన్న ఆరోపణలున్నాయి.

**విద్యాశాఖ నిర్వీర్యం!**

విద్యాశాఖా మంత్రిగా ఆ శాఖను సంస్కరించాల్సింది పోయి.. దాన్ని కూడా ఓ భారీ ఆదాయ వనరుగా మార్చుకున్న ఏకైక మంత్రి గంటాయేనంటే అతిశయోక్తికాదు. దీన్ని పూర్తిగా తన భార్యాబిడ్డలకు రాసిచ్చేశారు. డీఎస్సీ పోస్టుల పేరిట వసూళ్లు ప్రారంభించి, మెడిసిన్ సీట్లు, ఎయిడెడ్ పోస్టులు ఇలా ప్రతి వ్యవస్థను వేలానికి రోడ్డున పెట్టేశారు. భారీ స్థాయిలో ముడుపులు వసూలు చేసి కూడా ఎవరికీ పని జరగకపోవడం మరీ చోద్యం. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చేది లేదని సర్వత్రా సర్వేలు తేల్చిచెప్తుండటంతో ముడుపులు చెల్లించినవారు గగ్గోలు పెడుతున్నారు.

**గంటా జైత్రయాత్రకు బ్రేక్ తప్పదు**

తన అక్రమాల చిట్టా ఒకవేపు వెంటాడుతుండగా.. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఉత్తర నియోజకవర్గ బరిలో నిలిచిన కె.కె.రాజు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి వార్డులోని వీధివీధినీ ఇప్పటికే పలుమార్లు తిరిగి ప్రచారం నిర్వహించిన ఆయన ప్రతి ఒక్కరిని పేరుపెట్టి పలకరించే స్థాయికి ఆయన ప్రచారం చేరుకుందంటే అతిశయోక్తికాదు. ఏ వార్డులోకి ప్రచారానికి వెళ్లినా.. సమీప వీధులకు చెందిన ప్రజలు, పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా కె.కె.రాజు వెంట నడుస్తున్నారు. పార్టీలో ఆది నుంచీ ఉన్న కీలకనేతలు, ఈ మధ్యనే పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్లు ఎలాగైనా ఉత్తర నియోజకవర్గం వైసీపీదేనన్న కృతనిశ్చయంతో ప్రచారంలో పరుగులు తీస్తున్నారు. దీంతో ఈసారి గంటా జైత్రయాత్రకు బ్రేక్ తప్పదని విశ్లేషకులు చెప్తున్నారు.

## జనంలో ఒకడిగా కేకే రాజు

కె.కె.రాజు ప్రచార సరళి జనంలో ఒకడిగా.. జగన్‌కు తోడుగా.. అన్న తీరునే నడుస్తోంది. ప్రచారంలో భాగంగా ఏ వీధిలోకి వెళ్లినా అక్కడి జనాల్ని గుర్తుపట్టి అమ్మా.. అక్కా.. అన్నా.. చెల్లీ.. తమ్ముా.. బాబాయ్ ఇలా వరుసలు పెట్టి మరీ పిలుస్తూ వారికి మరింత చేరువవుతున్నారు. ముఖంలో సౌమ్యత, కంఠంలో గాంభీర్యం జనాలకు తమవాడేనన్న భరోసా కల్పిస్తోంది. గత ఏడాదిన్నరగా నియోజకవర్గ పరిధిలో ప్రతి అవసరాన్ని గుర్తించి తనకు సాధ్యమైన మేరకు వాటిని తీర్చుకుంటూ వస్తున్నారు. మంచినీటి వసతి సక్రమంగా లేని ప్రాంతాలకు రోజూ సొంత ఖర్చుతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. దీంతో ఇలాంటి వ్యక్తికి అధికారం కట్టబెడితే.. తమ దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగలరన్న నమ్మకాన్ని స్థానికుల్లో పెంచగలిగారు. ఇదిలా ఉండగా టీడీపీకి స్థానిక మాజీలు తలనొప్పిగా మారితే.. వైసీపీ అభ్యర్థికి వారే బలంగా మారారు. మాజీ కార్పొరేటర్లు బాణాల శ్రీనివాస్, సేనాపతి అప్పారావు, పామేటి బాబ్జి, ముత్యం సూర్యారావు, పోతు సత్యనారాయణ, జి.వి.రమణి తదితరులు పార్టీ ప్రచార కార్యక్రమాల్ని ముందుండి నడుపగలుగుతున్నారు. పార్టీ గుర్తు ఫ్యాన్‌ను, తమ అభ్యర్థి కె.కె.రాజును నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల మదిలోకి చేర్చగలిగారు. టీడీపీతో పోల్చుకుంటే ఇంటింటా ప్రచారంలో వైసీపీ శ్రేణులే ముందంజలో ఉన్నాయి. గంటా వర్గం ఓట్ల కొనుగోలుకు ఎన్ని వందల కోట్ల రూపాయలు వెదజల్లినా.. తమ పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తొమ్మిదేళ్ల శ్రమ, జనాల్లో ఆయన పెంచిన నమ్మకం, తమ అభ్యర్థి మచ్చలేని వ్యక్తిత్వం ముందు సరితూగలేవన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## భూకబ్జాదారు,
# అవినీతి అనకొండ 'గంటా'

**ఓటమి భయంతోనే చంద్రబాబు ప్రేలాపనలు! .. ఐదేళ్లలో రూ.6 లక్షల కోట్ల అవినీతి**

**వైసీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్‌రెడ్డి, చొక్కాకుల వెంకటరావు**




విశాఖ సిటీః ప్రజలంతా వైసీపీ వేపే ఉన్నారు. వార్ వన్ సైడ్ అని ప్రజలందరికీ తెలిసిపోయింది. దీంతో చంద్రబాబు బుద్ధి మందగించింది. ఓటమి భయం ఆయన అనుచరుల్నీ అవరించింది. అందుకే సంధి ప్రేలాపనలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. గురువారం సాయంత్రం నగరంలోని వైసీపీ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో రూ.6 లక్షల కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డ చంద్రబాబు.. తననెవరైనా విమర్శిస్తారన్న భయంతో ముందుగానే ఎదురుదాడికి దిగుతున్నారని ఆక్షేపించారు. విశాఖ జిల్లాలో మంత్రిగా గంటా శ్రీనివాసరావు దోపిడీ చంద్రబాబు కంటికి కనిపించలేదా.. అని ఎద్దేవా చేశారు. గంటా ఎన్నికల బరిలో నిలిచిన ప్రతి నియోజకవర్గంలోనూ లెక్కకు మిక్కిలి భూదందా చేశారని, అవన్నీ చంద్రబాబు కనుసన్నల్లోనే జరిగాయని ఆరోపించారు. వేల కోట్ల రూపాయలు దోచుకున్న గంటా ఆ డబ్బుతో ఎలాగైనా ఓటర్లను కొనేయొచ్చన్న ధీమాతోనే విశాఖ ఉత్తర నియోజకవర్గం బరిలో నిలిచారన్నారు. జిల్లాకు చెందిన అయ్యన్నపాత్రుడు, నగరానికి చెందిన బండారు సత్యనారాయణ మూర్తి, వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు.. ఇలా పార్టీకి చెందిన ప్రతి ఎమ్మెల్యే అవినీతిలో కూరుకుపోయారని ధ్వజమెత్తారు. ఈ అవినీతి గ్యాంగ్ లీడర్ గంటా గురించి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రతి ఓటరుకీ తెలుసన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కె.కె.రాజు రూపంలో గంటాకు ఎదురుదెబ్బ తప్పదని జోస్యం చెప్పారు.

పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో 600 అబద్ధపు హామీలతో అందలాన్నెక్కిన టీడీపీ ప్రభుత్వం.. ప్రస్తుతం కూడా అవే బూటకపు హామీలను గుప్పిస్తున్నారని ఆక్షేపించారు. మాట తప్పని, మడమ తిప్పని నేత వైఎస్సార్ బాటలో నడిచే జగన్‌పై జనాల్లో పూర్తి స్థాయి నమ్మకం ఉందన్నారు. నేరుగా తనను కలిసేందుకే వీల్లేని గంటా కంటే.. పిలిస్తే పలికే కె.కె.రాజు పట్ల స్థానిక ఓటర్లు అభిమానం చూపి, సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపిస్తారని గెలిపించాలని కోరారు.

ప్రముఖ సినీనటి రమ్యశ్రీ మాట్లాడుతూ చంద్రబాబువి అవకాశవాద రాజకీయాలని ఎద్దేవా చేశారు. హైటెక్ సిటీ ప్రతిపాదనలొచ్చినపుడు గచ్చిబౌలి, పంజాగుట్ట ఇలా కొన్ని ప్రాంతాల పేర్లు చెప్పి.. తన సామాజిక వర్గానికి చెందిన వారితో భూములు చవగ్గా కొనిపించాకే.. హైటెక్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని ఆరోపించారు. రాజధాని నిర్మాణ సమయంలో కూడా తొలుత కొన్ని నగరాల పేర్లు చెప్పి.. వారి అనుచరులు చవగ్గా భూముల్ని దక్కించుకున్నాకే అమరావతిని రాజధానిగా నిర్ణయించారన్నారు. బుద్ధుడి మాదిరి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సుమారు పదేళ్లు ప్రజల మధ్యే నిరంతరం ఉన్న జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఉత్తర నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గంటా సంచులకొద్దీ డబ్బులు వెదజల్లి గెలిచేయగలమన్న ధీమాతో ఉన్నారని.. ఈ నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని.. గంటాకు గట్టిగా బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో పార్టీ బీసీ నాయకులు తుల్లి చంద్రశేఖర్‌యాదవ్ కూడా పాల్గొన్నారు.

## జగన్‌తోనే కాళింగులకు గుర్తింపు

**39వ వార్డు రోడ్ షోలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి**



మాధవధారః ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు రాష్ట్రంలో కొన్ని చోట్ల అధిక ప్రభావం కలిగిన సామాజిక వర్గాల్లో కాళింగ సామాజిక వర్గం ఒకటని, నాటి మహానేత హయాంలోనే కాళింగులకు గుర్తింపు లభించిందని, ఆయన మరణానంతరం ఏర్పడిన ప్రభుత్వాలు కాళింగ సామాజిక వర్గ విచ్ఛిన్నానికి కుట్రలుకుతంత్రాలు పన్నుతున్నారని, ఏది ఏమైనా కాళింగులకు జగన్‌తోనే మళ్లీ గుర్తింపు లభించిందని కేంద్ర మాజీ మంత్రి కల్లి కృపారాణి పేర్కొన్నారు.

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 39వ వార్డులో నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కేకే రాజుకు మద్దతుగా ఈమె భారీ రోడ్ షోలో పాల్గొని, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృపారాణి మాట్లాడుతూ టీడీపీ అవినీతిని, రాజకీయ ఊసరవెల్లి గంటా శ్రీనివాసరావు అక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. కళింగ సామాజిక వర్గానికి వైసీపీ అన్యాయం చేసిందంటూ టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాల్ని తిప్పికొడుతూ.. కళింగులంతా వైసీపీ వెంటేనంటూ కృపారాణి పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా కె.కె.రాజు మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్సార్ సంక్షేమ పాలనకు చంద్రబాబు చరమగీతం పాడారని ఆక్షేపించారు. 108 అంబులెన్స్, ఆరోగ్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ధనార్జనే ధ్యేయంగా ప్రాజెక్టుల అంచనాలు పెంచుకుంటూ రాష్ట్రాన్ని దోచుకున్నారని పేర్కొన్నారు. నారాసుర పాలన అంతానికి రాష్ట్ర ప్రజలంతా పంతం పట్టారన్నారు. గత 20 ఏళ్లుగా స్థానికంగా స్థిర నివాసం ఏర్పరచుకుని, తన వంతుగా సమాజ సేవ చేయాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్టు తెలిపారు. విలువలు, విశ్వసనీయత కలిగిన రాజన్న బిడ్డ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుని, సంక్షేమ ఫలాలు అందుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనని గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.

**టీడీపీ పాలనపై విమర్శల జోరు**
**మండుటెండలో ప్రచార హోరు**

భగభగమండే ఎండల్నిసైతం లెక్క చేయకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారం దూసుకెళ్తోంది.

ఒక్కో ఎన్నికలో ఒక్కో నియోజకవర్గాన్ని ఆశ్రయించే వలసపక్షి గంటా శ్రీనివాసరావు అక్రమాలతోపాటు, ఎన్నికలకు మూడు మాసాల ముందు మాత్రమే ప్రజాసంక్షేమం గుర్తుకొచ్చిన టీడీపీ పాలనను ఎండగడుతూ కె.కె.రాజు చేస్తోన్న ప్రసంగాలు ఆకట్టుకుంటున్నాయి.

గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నగరంలోని 39వ వార్డు మాధవధార, మురళీనగర్, బిర్లా జంక్షన్ తదితర ప్రాంతాల్లో రోడ్‌షో కొనసాగింది. అడుగడుగునా స్థానిక ప్రజల అభిమానం వెల్లువెత్తింది. వందలాది బైక్‌లతో యువత, అభిమానులు రోడ్ షోను అనుసరించారు.

పార్టీ గుర్తు సీలింగ్ ఫ్యాన్ బొమ్మలు, పోలింగ్ ఈవీఎం నమూనాలతో ముందుకుసాగారు.

ఈ ర్యాలీలో స్థానిక వైసీపీ ఎన్నికల పరిశీలకుడు సనపల చంద్రమౌళి, సినీ నటి రమ్యశ్రీ మైనార్టీ సెల్ నాయకుడు బర్కత్ అలీ, స్థానిక వార్డు అధ్యక్షుడు పప్పల సునీత, త్రినాధ స్వామి, బగాది విజయ్, మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను, దమయంతి, మల్లేశ్వరి, నంబాల ఈశ్వరరావు, పైడి శ్రీను, సీపాన రాము, నంబాల రాజేష్, రాధ, స్థానిక వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com